RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శనివారం, ఏప్రిల్ 11, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 10



## రాష్ట్రపతిని కలిసిన రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా

హైదరాబాద్, ఏప్రిల్ 10 : తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము తో భేటీ అయ్యారు. తెలంగాణ గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన తొలిసారి రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిశారు.



## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

ఈ క్యాలెండర్ సంవత్సరం (2026) నుండి 2.1% డిఏ పెంపు

ఇంతకు ముందు 50.7% డిఎ ఉండగా, ఇపుడు దాన్ని 52.8% కి పెంపు

పెరిగిన డిఎ జనవరి 1, 2026 నుండి అమలు



## జీహెచ్ఎంసి అవినీతికి ముఖ్యమంత్రి బాధ్యుడు

::: కల్వకుంట్ల కవిత



## మహిళా భద్రత కోసం 'షీ నేత్ర టీమ్స్'!

జోన్‌కో బృందం చొప్పున 7 ప్రత్యేక టీమ్‌ల ఏర్పాటు

అత్యాధునిక కెమెరా డిటెక్టర్లను అందజేసిన సీపీ సజ్జనర్



# తెలంగాణలో 2 లక్షల రేషన్ కార్డుల రద్దు

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ( వాయిస్ టుడే )**

రాష్ట్రంలో రేషన్ కార్డుల అనర్హుల జాబితాను గుర్తించే పనిలో అధికారులు పడ్డారు. విజిలెన్స్ అధికారులు రహస్యంగా ఆడిట్ నిర్వహించగా.. భారీగా అవకతవకలు ఉన్నట్లు తేలింది. దీంతో ఆ రేషన్ కార్డులను రద్దు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. అంతేకాకుండా రేషన్ కార్డు ద్వారా ఇప్పటివరకు పొందిన సబ్సిడీని కూడా రికవరీ చేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఇప్పుడు రేషన్ కార్డుదారుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.తెలంగాణలో అనర్హులకు 1.40 లక్షల రేషన్ కార్డులను రద్దు చేసినట్లు ఇటీవలె కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బాంభానియా పార్లమెంటుకు చెప్పిన సంగతి తెలిసిందే. మరోవైపు రేవంత్ రెడ్డి సర్కార్ కూడా అనర్హులు కలిగి ఉన్న రేషన్ కార్డుల ఏరివేత ప్రక్రియను ముమ్మరంగా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే తెలంగాణ విజిలెన్స్ విభాగం.. గుట్టు చప్పుడు కాకుండా.. రేషన్ కార్డులకు సంబంధించి రహస్య ఆడిట్ నిర్వహించగా అందులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. హైదరాబాద్‌లోనే ఏకంగా 2 లక్షల మంది అనర్హులు రేషన్ కార్డులు కలిగి ఉన్నారని తేలింది.పాన్ కార్డు, గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్టీ) నంబర్లను రేషన్ కార్డు డేటాతో విజిలెన్స్ అధికారులు లింక్ చేయగా.. కీలక విషయాలు బయటపడినట్లు తెలుస్తోంది. ఒక్క హైదరాబాద్ నగరంలోనే దాదాపు 2 లక్షల మంది ఆదాయపు పన్ను (ఇన్‌కం ట్యాక్స్) చెల్లించే వారు రేషన్ కార్డులను పొందినట్లు వెల్లడైంది. దీనికి సంబంధించి ఇప్పటికే 80 శాతం వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ఐటీ పన్ను చెల్లించేవారు, ప్రభుత్వ ఉద్యోగుల రేషన్ కార్డులను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాఫ్ట్‌వేర్‌తో విజిలెన్స్ అధికారులు గుర్తించడం

(మిగతా 2వ పేజీలో)

# కేసీఆర్ వెంట... 2సార్లు కేసీఆర్‌పై పోటీ..



**హైదరాబాద్, ఏప్రిల్ 10, ( వాయిస్‌టుడే)**

తెలంగాణ రాజకీయాల్లో జీవన్ రెడ్డిది ఓ ప్రత్యేక శైలి. 1983లో మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచినా ఇంకా సొంత నియోజకవర్గానికి మాత్రమే అంటిపెట్టుకుని ఉన్న అరుదైన నేత. అంతే కాదు ఏ కేసీఆర్‌పై రెండు సార్లు పోటీ చేసారో ఇప్పుడు అదే కేసీఆర్ పార్టీలోకి వెళుతుండటం ఆసక్తికర పరిణామం. ఒకప్పుడు ఎవరినైతే ఓడించడానికి తన సర్వశక్తులూ ఒడ్డారో, నేడు అదే నాయకుడి వెనుక నడవడానికి సిద్ధపడ్డారు. జగిత్యాల ప్రజల తలలో నాలుకగా మెదిలి, కాంగ్రెస్ కోటను కాపాడిన తాటిపర్తి జీవన్ రెడ్డి, నేడు గులాబీ కండువా కప్పుకోవడం వెనుక రాజకీయ అవసరాలకు మించిన ఆత్మగౌరవం, అసంతృప్తి దాగి ఉన్నాయి.తెలుగు రాష్ట్రాల రాజకీయాలు తెలిసిన ఎవరికైనా

(మిగతా 2వ పేజీలో)



# తెలంగాణలో ఒంటరి పోరే

**హైదరాబాద్, ఏప్రిల్ 10, ( వాయిస్ టుడే)**

తెలంగాణలో బీజేపీ ఇక ఒంటరిపోరుకే సిద్ధమవుతుంది. ఎటువంటి పొత్తులకు సిద్ధపడకూడదని నిర్ణయించినట్లు కనపడుతుంది. రానున్న కాలంలో టీడీపీ, జనసేనతో పొత్తు పెట్టుకుంటుందన్న ప్రచారాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు బహిరంగంగానే ఖండించారు. ఆ పొత్తు వల్ల ప్రమాదమే కాని... ప్రయోజనం లేదని తెలంగాణ బీజేపీ నేతలు ఫిక్స్ అయినట్లుంది. మొన్నటి మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను ప్రచారానికి రావాలని ఆహ్వానించిన నేతలు తర్వాత మాత్రం ఆ ఆలోచనను విరమించుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో ఎవరితో పొత్తు ఉండదని ప్రకటించారు. దీని వెనకకూడా అదే కారణమని అంటున్నారు. టీడీపీ, జనసేనలకు ఆంధ్రాపార్టీలుగా ముద్ర పడింది. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, జనసేన, బీజేపీలు పొత్తులో ఉన్నాయి. అయితే తెలంగాణకు వచ్చే సరికి ఆ పొత్తు పనిచేయదు. కూటమి వికటిస్తుంది. సెంటిమెంట్ అంటుకుంటే అసలుకే మోసం వస్తుంది. అందుకే ఏఎన్నికల్లోనూ టీడీపీ, జనసేనలతో నేరుగా పొత్తు పెట్టుకోకూడదని రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. ఇదే అభిప్రాయం కేంద్ర నాయకత్వంలోనూ ఉంది.తెలంగాణలో బీజేపీ ఒంటరిగా ఎదుగుతుంది. ఇప్పటికే గతం కంటే బలంగా తయారయింది. అలాంటి సమయంలో అనవసరపు పొత్తులకు వెళ్లి పార్టీని ప్రజల్లో పలుచన చేయకూడదని భావిస్తున్నారు. ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి రావడం పెద్ద కష్టమేమీ కాదని, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల నుంచి అసెంబ్లీ ఎన్నికల వరకూ ఇదే సూత్రాన్ని పాటించాలని రాష్ట్ర నాయకత్వం కేంద్ర నాయకత్వానికి తెలియజెప్పిందని, అందుకు హైకమాండ్ కూడా అంగీకరించిందంటున్నారు. మరొకవైపు టీడీపీ, జనసేన ఓటు బ్యాంకు తమకు టర్న్ అయ్యే అవకాశం కూడా లేదని, పొత్తు పెట్టుకుంటే ఆ ఓట్లు పడకపోగా, పడే ఓట్లు కూడా రావన్నది పార్టీ నేతల అంచనాగా ఉంది.

# 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం



### ::: మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు

కడప : పిల్లలను సోషల్ మీడియా దుష్ప్రభావాల నుంచి కాపాడేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 13 ఏళ్లలోపు చిన్నారులను సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉంచేందుకు వీలుగా ఒక ముసాయిదా చట్టాన్ని సిద్ధం చేయాలని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలో మంత్రుల బృందం, ఉన్నతాధికారులు, మెటా, యూట్యూబ్ వంటి ప్రముఖ సోషల్ మీడియా సంస్థల ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, పిల్లల్లో సృజనాత్మకత దెబ్బతినకుండా వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. 13 నుంచి 16 ఏళ్లలోపు పిల్లలకు వారి వయసుకు తగిన కంటెంట్‌ను మాత్రమే అందుబాటులో ఉంచేలా

(మిగతా 2వ పేజీలో)

# మొక్కజొన్న రైతులకు మద్దతుగా ప్రజా ప్రభుత్వం

### కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి అడ్లూరి



జగిత్యాల : రబీ సీజన్ లో రైతులు పండించిన మొక్కజొన్న పంటకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం డీసీ ఎంఎస్ ల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ధర్మపురి వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రైతులు ధర్మపురి నియోజకవర్గంలో 25శాతం అధికంగా మొక్కజొన్న సాగు చేశారని అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, వెల్గటూర్, బుగ్గారం, గొల్లపల్లి, పెగడపల్లి మరియు ఎండపల్లి మండలాల్లో సీజన్ లో 4898 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని మంత్రి తెలిపారు. ఆరు మండలాల్లో సుమారుగా 1.46 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని మంత్రి తెలిపారు. రైతులు పెద్ద ఎత్తున పంట సాగు చేసిన నేపథ్యంలో రైతులకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం మెక్కజోన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రైతులు పండించిన పంటను దళారులు క్వింటాలుకు రూ. 1600 మాత్రమే చెల్లించి

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ ఆఫ్ ప్రజలు
శనివారం, ఏప్రిల్ 11, 2026

# కేసీఆర్ వెంట... 2సార్లు కేసీఆర్‌పై పోటీ



జీవన్ రెడ్డి పేరు సుపరిచితం. నేటి దిగ్గజనేతలు కేసీఆర్, చంద్రబాబు సమకాలికుడే కాదు, 1983లోనే ఎమ్మెల్యే.. యువ మంత్రి, ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. పలు పర్యాయాలు ఓడిపోయినప్పటికీ కాంగ్రెస్ గడ్డుకాలంలో చాలా సందర్భాల్లో జీవన్ రెడ్డి గెలిచి తన ప్రత్యేకత చాటుకున్నారు. అంతే కాదు తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న వేళ కేసీఆర్ సెంటిమెంటును కొనసాగించేందుకు రాజీనామాలు, ఉపఎన్నికల ఎత్తుగడలు వేసేవారు అలా 2006, 2008 కరీంనగర్ లోక్‌సభ ఉపఎన్నికల్లో కేసీఆర్ పై కాంగ్రెస్ తరఫున పోటీకి నిలిచారు. మొదటిసారి రెండు లక్షల ఓట్లతో కేసీఆర్ గెలిచినా.. 2008లో మాత్రం వైఎస్ సహకారంతో జీవన్ రెడ్డి కేసీఆర్ కు ముచ్చెమటలు పట్టించారు. కరీంనగర్ లో తనకు ఎదురు లేదనుకున్న గులాబీ నేతను దాదాపు ఓటమి అంచులదాకా నెట్టి కేవలం 15వేల మెజారిటీ మాత్రమే ఇచ్చారు. కానీ, కాలక్రమేణా పరిస్థితులు మారాయి. నేడు అదే కేసీఆర్ నాయకత్వాన్ని కీర్తిస్తూ, "ప్రజలు కోరిన దానికంటే ఎక్కువే చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్" అని జీవన్ రెడ్డి కీర్తించే దాకా పరిణామాలు మారాయి. శత్రువు నుంచి మిత్రుడిగా మారిన ఈ ప్రస్థానం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.జీవన్ రెడ్డి అంటే సంప్రదాయ రాజకీయ నాయకత్వానికి ఉదాహరణ. ఆయన ఇల్లు, ఆఫీసు చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదు. ఆధునిక కార్పొరేట్ రాజకీయాల హంగులు ఆయన దరిచేరలేదు. ఆయన ఆఫీసు డెస్కు దశాబ్దాల నాటి పాత శైలిలో ఉంటుంది. అత్యంత సాధారణంగా ఉండే ఆ గదిలోనే వేల మందిని ప్రతిరోజూ కలుస్తుంటారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసినా ఆయన జీవనశైలి మారలేదు. కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే 'ఓపెన్ డోర్' పాలసీ ఆయనది. గల్ఫ్ బాధితులైనా, స్థానిక పేదలైనా ఆయన వద్దకు వెళ్లి కష్టాలు తీర్చమని అడుగుతారు. ఇంటికి వచ్చిన వారికి పప్పు, పచ్చిపులుసు, మామిడికాయ తొక్కుతో 'సింపుల్ లంగర్' దశాబ్దాలుగా వడ్డిస్తున్నారు. వైఎస్ హయాంలో అత్యధిక సీఎం రిలీఫ్ ఫండ్ సాధించుకున్న నేత కూడా జీవన్ రెడ్డి గారే. కాంగ్రెస్ నాయకులకు ఢిల్లీ పర్యటనలు, 10 జనపథ్ అపాయింట్‌మెంట్ కోసం పడిగాపులు సర్వసాధారణం. కానీ, జీవన్ రెడ్డి శైలి వేరు. ఆయన ఎన్నడూ పదవుల కోసం ఢిల్లీ వీధుల్లో లాబీయింగ్ చేయలేదు. తనకు పదవి రావాలన్నా, పోవాలన్నా అది తన పనితీరు మీద ఆధారపడాలే తప్ప హైకమాండ్ ప్రదక్షిణల వల్ల కాదన్నది ఆయన నమ్మకం. తన నియోజకవర్గమే ఢిల్లీ, ప్రజలే హైకమాండ్ అన్నట్లుగా సాగుతారు. ఇప్పుడు రేవంత్ తో వైరం కూడా ఆ ఆత్మగౌరవ ప్రతిష్టతోనే వచ్చిందని చెబుతారు. 42 ఏళ్ల పాటు పార్టీతో నడిచి నేడు వీడటానికి జీవన్ రెడ్డి చెప్పిన కారణాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడేశాయి. "తెలంగాణ ప్రజలు మార్పు కోసం ఆశపడి ఓటేశారు, కానీ నేడు నిరాశకు గురవుతున్నారు" అని ఆయన చేసిన విమర్శలు చాలా ఘాటైనవి. ఫిరాయింపుల రాజకీయాలను ప్రోత్సహించడం, సీనియర్లకు గౌరవం ఇవ్వకపోవడం వంటి అంశాలు ఆయన ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయి. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు 2014లో ఒంటరి పోరాటం చేసి గెలిచిన తనకు, నేడు సొంత పార్టీలోనే గుర్తింపు కరువైందన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జీవన్ రెడ్డిని కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించింది. 2018లో ఓడిపోతే ఎమ్మెల్సీని చేసింది. అంతకు ముందు కాంగ్రెస్ హయాంలో మంత్రిని చేసింది. మొత్తం 14 సార్లు జీవన్ రెడ్డికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది. బుజ్జగించేందుకు జాతీయ నేతలు, పీసీసీ అధ్యక్షులతో సహ అందరూ ఆయన ఇంటికి వెళ్లి కాంగ్రెస్ లో కొనసాగాలని కోరారు. కేవలం ఒకరితో ఆభిజాత్యానికి పోయి తల్లిలాంటి పార్టీని వీడటం సరికాదని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ లాంటి కుటుంబ పార్టీలోకి వెళ్తే కేసీఆర్ ప్రేమలు ఎప్పటికీ ఉండవని హెచ్చరిస్తున్నారు.జగిత్యాల గడ్డపై తనకంటూ ఒక ముద్ర వేసుకున్న జీవన్ రెడ్డి, ఇప్పుడు కేసీఆర్ గూటికి చేరబోతున్న నేపథ్యంలో.. ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో సమీకరణాలు మారతాయా. రాజకీయం అంటే కేవలం అధికారమే కాదు, ఆత్మగౌరవంతో కూడిన ప్రయాణం అని జీవన్ రెడ్డి చెప్పకనే చెబుతున్నారు. బిఆర్ఎస్‌లో ఆయన ప్రస్థానం ఎలా సాగుతుందో.. తన కోడలికి రాజకీయ వారసత్వం అప్పగించి వానప్రస్తంలోకి జారుకుంటారో చూడాలి

# జీహెచ్ఎంసి అవినీతికి ముఖ్యమంత్రి బాధ్యుడు : కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ : జీహెచ్ఎంసీలో తీవ్రమైన అవినీతికి ముఖ్యమంత్రి బాధ్యులు. సీఎం తన అనుచరులకు నామినేషన్ పద్ధతిలో టెండర్లు కట్టబెడుతున్నడని జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏలో పనులన్నీ టెండర్ల ద్వారానే ఇవ్వాలి. టెండర్లు లేకుండా జీహెచ్ఎంసీలో 1,148 కోట్ల పనులు అప్పగించారు. జీహెచ్ఎంసీ లో కాంగ్రెస్ భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతోంది. వెంటనే నామినేషన్ల పద్ధతిని రద్దు చేసి కాంట్రాక్ట్ పద్ధతిలో టెండర్లు ఇవ్వాలని అమె అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించటం ఆపాలి. లేదంటే మీ అవినీతి పై ఈడీకి ఫిర్యాదు చేస్తాం. కాళేశ్వరం మరమ్మత్తులను కమీషన్ల కోసమే చేస్తున్నారు . కాళేశ్వరం ఫెయిల్ అయ్యిందని చెప్పేందుకు ఎనిమిదిన్నర లక్షల ఎకరాలు ఎండబెట్టిన కర్కోటక ప్రభుత్వం ఇది. మహిళ బిల్లుకు 2011 జనాభా లెక్కలు ప్రతిపాదిక అంటే మోసం చేయటమే. బీజేపీ మరోసారి తన బీసీ వ్యతిరేకతను చాటుకుంటోంది . ఎంపీ అర్వింద్ కు తెలివి లేదు. నా గురించి పిచ్చి పిచ్చిగా మాట్లాడితే ఊరుకునేది లేదు. జీహెచ్ఎంసీలో తీవ్రమైన అవినీతి జరుగుతోంది. జీహెచ్ఎంసీ ఏర్పడిన తర్వాత కచ్చితంగా కొన్ని మంచి మార్పులు జరిగాయి. కానీ ఇప్పటికి కూడా చినుకుపడితే ఎక్కడి కార్లు అక్కడే నిలిచి పోయే పరిస్థితి ఉంది. హైదరాబాద్ అభివృద్ధి కోసం అంటూ హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న 35 వేల కోట్ల రూపాయల ఫ్లాట్లను అమ్మారు. కానీ ఆ డబ్బులు మాత్రం హైదరాబాద్ నగర అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడలేదు. హెచ్ఎండీఏ లో ఒక ఆరు డిపార్ట్ మెంట్లు మాత్రమే ప్రధానంగా ఉన్నాయి. వాటిల్లోనే విజిలెన్స్, ప్లానింగ్ డిపార్ట్ మెంట్ ఉంటుంది. ఐతే మనం ఏదైనా టెండర్ ఇవ్వాలంటే గ్రామాల్లో సైతం 5 లక్షలు దాటితే టెండర్ రూపంలో ఇస్తాం. కానీ హెచ్ఎండీఏ పరిధిలో భారీఎత్తున నామినేషన్ రూపంలో కాంట్రాక్ట్ లు కట్టబెట్టారని అన్నారు. గత ప్రభుత్వం బీఆర్ఎస్ నాటి నుంచే ఈ పద్ధతి కొనసాగుతోంది. 2017 నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ విధంగా 480 కోట్ల రూపాయలను కాంట్రాక్టర్లకు ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అదే మాదిరిగా 1148 కోట్లు పూర్తిగా నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్ట్ లు ఇచ్చారు. ఇందులో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది. ఇది తెలంగాణ స్టేట్ ఫైనాన్షియల్ కోడ్ కు పూర్తిగా వ్యతిరేకం నామినేషన్ల పద్ధతిలో కాంట్రాక్ట్ లు ఇవ్వవద్దని 2023 లోనే వేసిన కమిటీ స్పష్టం చేసింది. ఆయన సరే ఈ ముఖ్యమంత్రి 1148 కోట్లు నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్ట్ ఇచ్చాడు. ఇన్ని వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయటాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.

50 కోట్లు దాటితే కచ్చితంగా టెండర్ పిలవాల్సిందే. టెండర్లు పిలవటం కారణంగా మళ్లీ సగం వరకు కూడా ప్రభుత్వానికే ఆదాయం వస్తుంది. హెచ్ఎండీఏ కు ముఖ్యమంత్రే ఛైర్మన్, మున్సిపల్ మంత్రి వైస్ ఛైర్మన్ ఉంటాడు. కానీ మన ఖర్మ కొద్దీ ఈ ముఖ్యమంత్రే నేనే రాజు, నేనే మంత్రి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాడు. వీళ్లు ఏదైతే నామినేషన పద్ధతిలో టెండర్లు పిలిచారో ఆ డిపార్ట్ మెంట్ లో 6 వేల మంది పనిచేస్తున్నారు. వారికి 23 వేలకు పైగా జీతాలు ఇవ్వాల్సి ఉంటే 13, 500 లు మాత్రమే ఇస్తున్నారు. నర్సరీ డిపార్ట్ మెంట్ లో మొక్కలు నాటటానికి, పెంచటానికి, పంచటానికి మీరు చే సిన అవినీతి చిట్టా మా దగ్గర ఉంది. అవుట్ రింగ్ రోడ్ కు సంబంధించి ఒక కంపెనీ పై సిట్ వేశారు. కానీ ఆ సిట్ ఏమైందో తెలియదు. ముఖ్యమంత్రి తో సిట్టింగ్ ద్వారా ఆ సిట్ మాయమైందా? అవుటర్ రింగ్ రోడ్ ను అమ్ముకున్నట్లుగా తయారు చేశారు. అక్కడ మెయింటెనెన్స్ కోసం మొత్తం ఖర్చు ప్రభుత్వం నుంచే పెడుతున్నారు. అసలు అవుటర్ మీద అవుతున్న ప్రమాదాల గురించి ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. అక్కడ ఉండాల్సినంత మంది లేబర్లను కూడా పెట్టటం లేదు. ముఖ్యమంత్రి వద్ద సంచులు మోసే వ్యక్తి ఈ డిపార్ట్ మెంట్ కు వైస్ ఛైర్మన్ అన్నట్లు ఉన్నాడు. రియల్ ఎస్టేట్ సంస్థలను ఇప్పటికే హైడ్రా పేరుతో బెదిరించారు. స్క్వేర్ ఫీట్ కు 150 రూపాయల చొప్పున వారి వద్ద వసూలు చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ సంస్థలను బెదిరించటమనేది వెంటనే మానుకోవాలని హెచ్చరిస్తున్నాని అన్నారు.

# మహిళా బిల్లుకు రండి...ఏకగ్రీవం చేద్దాం

## ::: ప్రధాని నరేంద్రమోడి పిలుపు



న్యూఢిలకలీ, ఏప్రిల్ 10 పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల చట్టసవరణ బిల్లుకు కౌంట్‌డౌన్ ప్రారంభమయ్యింది. విపక్షాలు బిల్లుకు సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 16,17,18 తేదీల్లో జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులు హాజరై ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించాలని ప్రధాని మోదీ కోరారు. ఏప్రిల్ 16,17,18 తేదీల్లో జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులు హాజరై ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించాలని ప్రధాని మోదీ కోరారు. 2029 లోక్‌సభ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు అన్ని పార్టీలు మద్దతివ్వాలని ప్రధాని మోదీ కోరారు. ఏప్రిల్ 16,17,18 తేదీల్లో జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు అన్ని పార్టీల ఎంపీలు హాజరు కావాలని మోదీ విజ్ఞప్తి చేశారు. మహిళా బిల్లు ఆమోదానికి ఏకాభిప్రాయ సాధన కోసం -- కృషిచేయాలంటూ అన్ని రాజకీయ పక్షాలకు ప్రధాని పిలుపునిచ్చారు. ఈ మార్పులు భారతదేశవ్యాప్తంగా ఉన్న మహిళల ఆకాంక్షలను ప్రతిబింబిస్తున్నాయని, వీటిని కేవలం శాసనపరమైన ప్రక్రియ అని పిలవడం తక్కువ చేసి చెప్పడమే అవుతుందని అన్నారు. అంతేకాకుండా, ఇది భారతదేశ నాగరికతా స్ఫూర్తికి ఎప్పటినుంచో మార్గదర్శకంగా ఉన్న ఒక సూత్రానికి ధృవీకరణ అని ఆయన అన్నారు.భారతదేశ జనాభాలో సగం మంది మహిళలేనని, దేశ అభివృద్ధిలో వారు కీలక పాత్ర పోషించారని పేర్కొంటూ, వారి సాధికారత కోసం నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. మెరుగైన విద్య, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, ఆర్థిక సహాయం అందించడం వల్ల ఆర్థిక, సామాజిక జీవితంలో మహిళల భాగస్వామ్యానికి పునాదులు మరింత బలపడ్డాయని ఆయన అన్నారు. సమాజంలో మహిళల పాత్రకు అనుగుణంగా రాజకీయాలు, శాసనసభలలో వారి భాగస్వామ్యం లేకపోవడం దురదృష్టకరమని ప్రధానమంత్రిభావితరాల కోసం మహిళా రిజర్వేషన్ బిల్లు అన్నారు మోదీ. వికసిత్ భారత్ లక్ష్యం సాధించాలంటే మాతృశక్తిని, నారీశక్తిని పూర్తిస్థాయిలో పటిష్ఠం చేయాలని మోదీ వీడియో సందేశం జారీ చేశారు. ప్రజాస్వామ్యం కాలక్రమేణా మరింత సమ్మిళితం అవుతుందని ఇలాంటి సందర్భాలు చాటిచెబుతాయన్నారు. ఇది సాధారణ శాసన ప్రక్రియ కాదన్నారు. దేశంలో కోట్లమంది మహిళల ఆకాంక్షలకు ప్రతిరూపమని అన్నారు. "కమిటీలు ఏర్పాటు చేశారు, బిల్లు ముసాయిదాలు ప్రవేశపెట్టారు కానీ అవి ఎన్నడూ కార్యరూపం దాల్చలేదు," అని ప్రధాని మోదీ అన్నారు. "కానీ శాసనసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలనే విస్తృత ఏకాభిప్రాయం అలాగే నిలిచి ఉంది. సెప్టెంబర్ 2023లో, పార్లమెంట్ అదే ఏకాభిప్రాయ స్ఫూర్తితో నారీ శక్తి వందన అధినియమ్‌ను ఆమోదించింది. నేను దానిని నా జీవితంలోని అత్యంత ప్రత్యేకమైన సందర్భాలలో ఒకటిగా భావిస్తాను." అని ప్రధానమంత్రి తన వీడియో సందేశంలో పేర్కొన్నారు.ఇదిలావుంటే, 2023లో కూడా పార్లమెంట్ ఉభయసభలు మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాయి. లోక్‌సభ స్థానాల సంఖ్యను 543 నుంచి 816కి పెంచి, వాటిలో 273 స్థానాలను మహిళలకు కేటాయించడానికి వీలుగా మహిళా రిజర్వేషన్ చట్టంలో మార్పులు చేస్తున్నారు. 2011 జనాభా ఆధారంగా మహిళకు రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్రం రాజ్యాంగ సవరణ బిల్లును తెస్తోంది. బిల్లులో కొన్ని మార్పులు చేయాలని విపక్షాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఓబీసీ , ముస్లిం, ఎస్సీ,ఎస్టీ వర్గాల మహిళలకు కోటా కల్పించాలని కోరుతున్నాయి.మహిళా రిజర్వేషన్ బిల్లు కోసంపై కాంగ్రెస్ పార్టీ కూడా కీలక చర్చలు జరుపుతోంది. మరో వైపు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు డీలిమిటేషన్‌పై చర్చిస్తారు.

# షెడ్యూల్ ప్రకారం ఇంటర్ రిజల్ట్స్

హైదరాబాద్, ఏప్రిల్ 10 : తెలంగాణలో ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలపై గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. ఫలితాలను ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేస్తోందంటూ వస్తున్న వార్తలు విద్యార్థుల్లో, తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ స్పందిస్తూ అధికారిక వివరణను విడుదల చేసింది. ఫలితాల ప్రకటనలో ఎలాంటి జాప్యం జరగడం లేదని, అదంతా కేవలం అవాస్తవ ప్రచారమేనని కొట్టిపారేసింది.గత పదేళ్లుగా ఇంటర్ ఫలితాలు ఎప్పుడూ ఏప్రిల్ మొదటి వారంలో విడుదల కాలేదని విద్యాశాఖ అధికారులు తెలిపారు. జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ, సాంకేతిక అంశాల పరిశీలన వంటి వివిధ కారణాల వల్ల ప్రతి ఏటా ఫలితాల తేదీలు మారుతూ వస్తున్నాయని చెప్పారు. 2014 నుంచి 2025 వరకు విడుదలైన తేదీలను గమనిస్తే.. ఫలితాలు ఏప్రిల్ మూడో వారం లేదా మే నెలలో వచ్చినట్లు స్పష్టమవుతోందని చెప్పారు. ఈమేరకు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలను ఫ్యాక్ట్ చెక్ చేస్తూ.. గతంలో రిజల్ట్స్ విడుదల చేసిన తేదీలను వెల్లడించారు.2014 ఏడాదిలో మే 3, 2015లో ఏప్రిల్ 22న, 2016లో ఏప్రిల్ 22న, 2017లో ఏప్రిల్ 16న, 2018లో ఏప్రిల్ 13న, 2019లో ఏప్రిల్ 18న, 2020లో జూన్ 18న, 2021లో జూన్ 28న, 2022లో జూన్ 28న, 2023లో మే 9న, 2024లో ఏప్రిల్ 24న, 2025లో ఏప్రిల్ 22న ప్రకటించినట్లు చెప్పారు. కొవిడ్ సమయంలో అంటే 2020, 2021 పరిస్థితులు భిన్నంగా ఉండటంతో జూన్ నెలలో అందర్ని పాస్ చేస్తూ ఫలితాలు విడుదలయ్యాయని తెలిపారు. గతేడాది ఏప్రిల్ 22న ఫలితాలు ప్రకటించినట్లు స్పష్టం చేశారు. ఈ క్రమాన్ని బట్టి చూస్తే.. ఈ ఏడాది కూడా మూల్యాంకన ప్రక్రియ ముగిసిన వెంటనే షెడ్యూల్ ప్రకారం అధికారికంగా ఫలితాలను ప్రకటిస్తామని అధికారులు వెల్లడించారు.సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న అసత్య వార్తలను నమ్మి విద్యార్థులు మానసిక ఒత్తిడికిలోను కావొద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఫలితాల తేదీ ఖరారు కాగానే విద్యాశాఖ స్వయంగా మీడియా ద్వారా, అధికారిక వెబ్‌సైట్ల ద్వారా ఫలితాలు వెల్లడిస్తుందని పేర్కొంది. కేవలం అధికారిక పోర్టల్స్‌లో వచ్చే సమాచారాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని కోరింది. తప్పుడు వార్తలను వ్యాప్తి చేసే వారిపై కూడా నిఘా ఉంచామని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని విద్యాశాఖ స్పష్టం చేసింది.కాగా, తెలంగాణ వ్యాప్తంగా ఫిబ్రవరి 25న ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాగా.. మార్చి 18తో పరీక్షలు ముగిశాయి. మొత్తం 1,495 పరీక్షా కేంద్రాల్లో సుమారు 9,97,075 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరయ్యారు. గతంతో పోలిస్తే ఈసారి పరీక్షలు అత్యంత పకడ్బందీగా నిర్వహించారు. ప్రస్తుతం జవాబు పత్రాల స్కానింగ్, కోడింగ్, డీ–కోడింగ్ ప్రక్రియలు సాగుతున్నట్లు తెలిసింది. ఫలితాల వెల్లడికి సంబంధించి ఇంటర్మీడియట్ బోర్డు కొద్ది రోజుల్లోనే అధికారిక ప్రకటన విడుదల చేయనుంది.

# మహిళా భద్రత కోసం 'షీ నేత్ర టీమ్స్'!

## జోన్‌కో బృందం చొప్పున 7 ప్రత్యేక టీమ్‌ల ఏర్పాటు

## అత్యాధునిక కెమెరా డిటెక్టర్లను అందజేసిన సీపీ సజ్జనర్

హైదరాబాద్ : మహిళల ఆత్మగౌరవానికి, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే రహస్య కెమెరాల గుట్టు రట్టు చేసేందుకు హైదరాబాద్ పోలీసు విభాగం సరికొత్త అస్త్రాన్ని సిద్ధం చేసింది. హోటళ్లు, మాల్స్, హాస్టళ్లు, విద్యా సంస్థలతో పాటు వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో నిఘా కెమెరాల ముప్పు నుంచి రక్షణ కల్పించేందుకు షీ నేత్ర టీమ్స్ ను ఏర్పాటు చేసింది. నగర కమిషనరేట్ పరిధిలోని ఏడు జోన్లకు ఒక్కో బృందం చొప్పున మొత్తం ఏడు షీ నేత్ర ప్రత్యేక టీమ్‌లను రంగంలోకి దింపింది. ఈ బృందాలకు అత్యాధునిక కెమెరా డిటెక్టర్ల వినియోగం, తనిఖీల సమయంలో పాటించాల్సిన నిబంధనల ఎస్‌వోపీపై రెండు దశల్లో పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చారు. బషీర్‌బాగ్‌లోని పాత కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఈ ప్రత్యేక బృందాలకు కెమెరా డిటెక్టర్ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షాపింగ్ మాల్స్‌లోని ట్రయల్ రూమ్‌లు, ఆస్పత్రులు, హోటళ్లు, హాస్టళ్లలో రహస్యంగా కెమెరాలు అమర్చి మహిళల గోప్యతకు భంగం కలిగించే ఘటనలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి ఈ ఏడు బృందాల ద్వారా నగరవ్యాప్తంగా ముమ్మరంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. తమ ప్రాంగణాల్లోని ప్రైవేటు ప్రదేశాల్లో రహస్య కెమెరాలు లేవని నిర్ధారించుకోవాల్సిన పూర్తి బాధ్యత ఆయా యాజమాన్యాలదేనని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని, అజాగ్రత్తగా ఉన్నా లేదా కెమెరాలు లభ్యమైనా సంబంధిత యాజమాన్యాలపై అత్యంత కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే ఆయా సంస్థలను, బాధ్యులైన ఉద్యోగులను బ్లాక్ లిస్ట్ చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి సంస్థ తప్పనిసరిగా 'కస్టమర్ సేఫ్టీ ఇన్ చార్జీ'ని నియమించుకోవాలని, వీరు షీ టీమ్స్‌కు నోడల్ ఏజెన్సీగా వ్యవహరించాలని సూచించారు. వీరికి పోలీసుల ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తామని, కెమెరా డిటెక్టర్లను యాజమాన్యం సమకూర్చుకోవాలని తెలిపారు. నిరంతరం తనిఖీలు చేస్తూ తమ ప్రాంగణం సురక్షితమని ధ్రువీకరించుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉంటుందన్నారు. మహిళల భద్రత సమిష్టి బాధ్యతని, ప్రజలు ఎక్కడైనా అనుమానాస్పద వస్తువులను గుర్తిస్తే వెంటనే డయల్ 100/112 లేదా షీ టీమ్స్ నంబర్ 9490616555 కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు సీపీ (క్రైమ్స్) శ్రీనివాసులు, మహిళా భద్రతా విభాగం డీసీపీ డాక్టర్ లావణ్య, షీటీమ్స్ ఏసీపీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 2 లక్షల రేషన్ కార్డుల రద్దు

గమనార్హం. మరోవైపు.. అనర్హులుగా తేలిన వారి రేషన్ కార్డులను రద్దు చేయడంపై ఇప్పుడు అధికారులు దృష్టి సారించారు. ఈ నేపథ్యంలోనే కేవలం రేషన్ కార్డులను రద్దు చేయడం మాత్రమే కాకుండా వారు పొందిన సబ్సిడీని కూడా తిరిగి వసూలు చేసేలా చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు కూడా రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటివరకు రేషన్ కార్డులు పొందిన అనర్హుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత భారీగా రేషన్ కార్డులను జారీ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పోల్చితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో 15 లక్షల కంటే ఎక్కువ రేషన్ కార్డులు ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవలె గణాంకాలు విడుదల చేసింది. ప్రస్తుతం తెలంగాణలో 17,348 రేషన్ దుకాణాలు ఉండగా.. వాటి నుంచి నెలకు 1.05 కోట్ల రేషన్ కార్డు దారులకు సరుకులు తీసుకుంటున్నట్లు కేంద్రం తెలిపింది. వీటిలో 99,36,073 ఫుడ్ సెక్యూరిటీ కార్డులు కాగా.. మరో 5,66,660 అంత్యోదయ అన్న యోజన కార్డులు ఉన్నాయని పేర్కొంది. 5146 అన్నపూర్ణ కార్డులు కూడా ఉన్నట్లు కేంద్రం స్పష్టం చేసింది.

# తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

హైదరాబాద్ : తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ యేడాది 2.1 శాతం డిఏ పెంచుతున్నట్లుప్రకటించింది. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ డీఏ లో పెంపు సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులకు శుభాకాంక్షలు. ఆర్టీసీ లో పెండింగ్ పనులు అభివృద్ధి కార్యక్రమాలపై పలు రీజియన్ లో ఆర్ ఎం లతో సమావేశాన్ని నిర్వహించి పెండింగ్ పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించడం జరిగిందని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించి ఉన్న ఏకైక పెండింగ్ డీఏ ను ప్రభుత్వం విడుదల చేసింది. జనవరి 2026 నుండి 2.1 శాతం పెరిగిన డీఏ అమలులోకి వచ్చింది... దీంతో సవరించిన డీఏ వల్ల 52.8 శాతానికి చేరింది. జనవరి నుండి ఇవ్వాల్సిన పెండింగ్ డీఏ లు భవిష్యత్ లో వచ్చే మూడు నెలలకు గాను ఒక్కో నెలలో విడుదల చేయడం జరుగుతుంది. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో మొదటి నుండి ఆర్టిసి సంస్థ పరిరక్షణ ,ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌల్యభం కేంద్రంగా పని చేస్తుంది. సంస్థకు ప్రధానంగా కార్మికుల సంక్షేమం పై వారికి సంబంధించిన ఆరోగ్య సంరక్షణ కు ఆసుపత్రి అప్గ్రేడేషన్ ,కారుణ్య నియామకాలు,దీర్ఘ కాలంగా రిమూవ్ అయిన వారిని త్రిమెన్ కమిటీ ద్వారా తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవడం ,కొత్త నియామకాలు చేపట్టి పని భారం తగ్గించడం ,కొత్త బస్సులు కొనుగోలు లాంటి అనేక కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న డీఏ 2.1 శాతం పెంచడం వల్ల గతంలో ఉన్న 50.7 శాతం నుండి 52.8 శాతానికి పెరిగింది. తెలంగాణ లో ఉన్న ప్రతి ఆర్టీసీ ఉద్యోగులందరికీ ఇది ఉపయోగపడుతుంది. తెలంగాణ లో లైఫ్ లైన్ గా ఉన్న ఆర్టీసీ నీ మరింత ప్రజల్లోకి తీసుకెళ్లలా కృషి చేయాలి. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

# 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

విధివిధానాలు రూపొందించాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా మహిళల పట్ల అవమానకరమైన, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లల డిజిటల్ భద్రతకు సంబంధించి ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి దేశాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేయాలని అధికారులకు లోకేశ్ సూచించారు. వయసు నిర్ధారణ కోసం డిజిలాకర్‌తో అనుసంధానించిన 'ఏజ్ టోకెన్' విధానంపై దృష్టి సారించాలని తెలిపారు. సోషల్ మీడియా ప్రభావంపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు. పాఠశాలల్లో 'నో బ్యాగ్ డే' రోజున విద్యార్థులకు, పీటీఎం సమావేశాల్లో తల్లిదండ్రులకు దీనిపై అవగాహన కల్పిస్తామని వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సోషల్ మీడియా సంస్థల ప్రతినిధులు... సున్నితమైన కంటెంట్‌ను పిల్లలకు దూరంగా ఉంచేందుకు తాము తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యాచరణకు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు మద్దతుగా ప్రజా ప్రభుత్వం

కొనుగోలు చేస్తున్నారని మంత్రి వివరించారు. రైతులకు మద్దతు ధర అందించాలని ప్రజా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నలు విక్రయించి క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర పొందాలని మంత్రి కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు రైతుల సమస్యలు పట్టించుకోలేదని మంత్రి అన్నారు. ధాన్యం కొనుగోలు లో క్వింటాల్ కు నాలుగు కిలోల కోత విధించారని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాలుగా ఎలాంటి కోత లేకుండా రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా కేఎస్ పీపీ 4వ స్నాతకోత్సవం

## ముఖ్య అతిథిగా నీతి ఆయోగ్ పూర్వ సీఈవో

## 35 మంది పట్టాల ప్రదానం

## నలుగురు ప్రతిభావంతులకు బంగారు పతకాలు బహుకరణ

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) తన నాలుగో స్నాతకోత్సవాన్ని ఏప్రిల్ 10, 2026న హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ఒక లాంఛనప్రాయ విద్యా ఊరేగింపు (అకడమిక్ ప్రొసెషన్)తో ప్రారంభమై, సందర్భానికి తగ్గ గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించింది. ఈ వేడుకలో నీతి ఆయోగ్ పూర్వ ముఖ్య కార్యనిర్వహణాధికారి, భారతదేశపు జీ-20 షెర్పా అమితాబ్ కాంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తన ప్రసంగంలో, ఆయన నూతన ఆవిష్కరణలు, సమగ్రత, దేశ నిర్మాణానికి ప్రాధాన్యత నిస్తూ, ప్రజా విధానం, పరిపాలనకు అర్థవంతంగా దోహదపడాలని పట్టభద్రులైన విద్యార్థులను ప్రేరేపించారు.

క్షేత్రస్థాయి పరిపాలన ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, భారతదేశ సమాఖ్య నిర్మాణంలో కీలకమైన రాష్ట్రాలు, జిల్లాలతో మమేకమవ్వాలని అమితాబ్ కాంత్ విద్యార్థులను కోరారు. తయారీ రంగంలో వాటాను పెంచడం, వ్యాపార వ్యయాన్ని తగ్గించడం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. 'జన విశ్వాస్' (ప్రజా విశ్వాసం)కు ప్రాధాన్యతనిస్తూ, ఎగుమతులను పెంచడానికి, భారతదేశ ప్రపంచ పోటీతత్వాన్ని మెరుగు పరచడానికి విశ్వాసాన్ని బలపేతం చేయడం, వ్యాపార పరిస్థితులను మెరుగుపరచడం చాలా కీలకమన్నారు. భారతదేశ జనాభాలో దాదాపు 46 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని పేర్కొంటూ, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడం యొక్క ప్రాముఖ్యతను కూడా వివరించారు. ప్రపంచ ప్రమాణాలతో భారతదేశ వ్యవసాయ, పారిశ్రామిక పనితీరును బేరీజు వేసుకోవాలని ఆయన పట్టభద్రులను ప్రోత్సహించారు.

బలమైన ఆవిష్కరణ వ్యవస్థ కోసం పిలుపునిస్తూ, పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించాలని, స్టార్టప్ లకు మద్దతు ఇవ్వాలని, రిస్క్ క్యాపిటల్ ను పొందేందుకు వీలు కల్పించాలని అమితాబ్ కాంత్ విద్యార్థులను కోరారు. 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న భారతదేశ ఆశయాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఈ దార్శనికతను సాధించడంలో యువ నిపుణులు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. భారతదేశ పురోగతిని గురించి ప్రస్తావిస్తూ, మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలలో వేగవంతమైన పురోగతిని ఆయన ఉదహరించారు. డిజిటల్ చెల్లింపులలో నాయకత్వం, కోడివ్-19 వ్యాక్సినేషన్ల వంటి భారీస్థాయి ప్రజా సేవల పంపిణీని కూడా ఆయన ప్రస్తావించారు. కృత్రిమ మేధస్సు, ఆరోగ్య సంరక్షణ, పోషణ వంటి రంగాలలో డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) యొక్క పరివర్తనాత్మక సామర్థ్యాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. వర్తమాన కాలాన్ని 'భారతదేశ దశాబ్దం'గా అభివర్ణిస్తూ, అమితాబ్ కాంత్ దేశానికి ఉన్న జనాభా పరమైన ఆధిక్యతను ఎత్తిచూపుతూ, పట్టభద్రులు ఆశావాదంతో, నూతన ఆవిష్కరణతో, దేశ నిర్మాణానికి కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.

తొలుత, ముఖ్య అతిథి, ఇతర ప్రముఖులు సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేయడంతో ఈ వేడుక లాంఛనంగా ప్రారంభమైంది. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ తన అధ్యక్షోపన్యాసంలో, పట్టభద్రులను అభినందించి, ముఖ్య అతిథిని సత్కరించారు. కేఎస్ పీపీ సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వాల్ అమితాబ్ ను పరిచయం చేశారు.

గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు విద్యార్థి ప్రతినిధి సెహజానా కాంట్రాక్టర్ తో ప్రమాణ స్వీకారం ప్రతిని అందించి, ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 35 మంది విద్యార్థులకు వారి డిగ్రీలతో పాటు, విద్యా నైపుణ్యాన్ని గుర్తించే మెరిట్ పతకాలను ప్రదానం చేశారు. పబ్లిక్ పాలసీ మాస్టర్స్ ప్రోగ్రామ్ లో మొదటి ర్యాంకు సాధించిన అభిజీత్ సుధీర్ రౌత్ కు అధ్యక్షుడి పేరిట నెలకొల్పిన బంగారు పతకం ఇచ్చి సత్కరించారు. ఉత్తమ క్యాప్ స్టోన్ ప్రాజెక్టుకు గాను సిమ్రాన్ కౌర్ డీన్ బంగారు పతకాన్ని అందుకున్నారు. యనమండ్ర మల్లికార్జునరావు స్మారక బంగారు పతకాన్ని అభిజీత్ సుధీర్ రౌత్, అమల్ శుక్లాలకు సంయుక్తంగా ప్రదానం చేశారు.

రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, గీతం ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా సంతకం కోసం డిగ్రీ రికార్డులను సమర్పించారు. విద్యార్థి ప్రతినిధి అనుష్క శర్మ స్నాతకోత్సవ ప్రసంగం చేయగా, కేఎస్ పీపీ అధ్యాపకురాలు డాక్టర్ వసుధా కద్జు వందన సమర్పణ చేశారు. కేఎస్ పీపీ డీన్ ప్రొఫెసర్ సయ్యద్ అక్బరుద్దీన్ కూడా పాల్గొన్నారు. పబ్లిక్ పాలసీ, పరిపాలన రంగంలో తమ వృత్తి ప్రస్థానాన్ని ప్రారంభించనున్న పట్టభద్రుల బృందానికి ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.



## మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు : ఎంపీ వద్దిరాజు

సుప్రసిద్ధ సామాజిక విప్లవకారుడు, గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఆయనకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఘనంగా నివాళులర్పించారు. పూలే కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన ప్రముఖుడని, 1873లో "సత్యశోధక సమాజం" అనే సంస్థను స్థాపించారని తెలిపారు. కుల వివక్షను ఎదుర్కొంటూ "గులాంగిరి" వంటి గ్రంథాలతో పాటు ఇతర రచనల ద్వారా సామాజిక చైతన్యం కలిగించారని పేర్కొన్నారు. మహాత్మా పూలే తన సతీమణి సావిత్రిబాయి పూలేకు విద్యాబోధ చేసి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దడమే కాకుండా, 1848లో బాలికల కోసం ప్రత్యేక పాఠశాలను ప్రారంభించారని వివరించారు. అలాగే వితంతువులు, అనాథల కోసం 1853లో సేవాసదన్‌ను స్థాపించిన మహోన్నత సేవలను గుర్తుచేశారు.గాంధీజీ కంటే ముందుగానే ప్రజలు ఆయన్ను "మహాత్మా"గా గౌరవించారని, ఆయన సేవలతో ప్రేరణ పొందినట్లు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేర్కొన్న విషయాన్ని ఎంపీ రవిచంద్ర స్మరించారు. మహాత్మా పూలే, అంబేద్కర్, సావిత్రిబాయి స్ఫూర్తితో కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణలో పెద్ద ఎత్తున గురుకులాలను ఏర్పాటు చేసి విద్యను అందరికీ చేరువ చేశారని కొనియాడారు. కేసీఆర్ పాలనలో బీసీలకు సముచిత ప్రాధాన్యం లభించిందని, అనేక బీసీ నాయకులకు రాజకీయ అవకాశాలు కల్పించారని తెలిపారు.విదేశాల్లో ఉన్నత విద్య కోసం యువతకు "మహాత్మా జ్యోతిరావు పూలే" పేరుతో ప్రవేశపెట్టిన పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించిన విషయాన్ని గుర్తుచేశారు. చివరిగా, న్యాయమైన హక్కుల సాధన కోసం, రాజ్యాధికారంలో సముచిత వాటా కోసం బీసీ సమాజం మరింత ఐక్యంగా ముందుకు సాగాలని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.

# బేగంపేట ప్రజా భవన్‌లో రుద్రారం జిపిఆర్ శ్రీ సాయినాథ్ గార్డెన్స్ మోసంపై బాధితుల ఆవేదన




పటాన్ చెరు: బేగంపేట ప్రజా భవన్‌లో శ్రీ సాయినాథ్ గార్డెన్స్ లేఅవుట్ బాధితులు తమ గోడును వినిపిస్తూ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. రుద్రారం గ్రామంలో ఉన్న ఈ లేఅవుట్‌పై భారీ మోసం జరిగిందని ఆరోపిస్తూ ప్లాట్ యజమానులు బేగంపేట ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. .బేగంపేట ప్రజా భవన్‌లో మా గోడును వినిపించాం... జీపీఆర్ శ్రీ సాయినాథ్ గార్డెన్స్ మోసంపై ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలి" అని బాధితులు విజ్ఞప్తి చేశారు. .డబుల్ రిజిస్ట్రేషన్లు, నకిలీ పాస్‌బుక్స్ వల్ల మా ఆస్తులు ప్రమాదంలో పడ్డాయి... బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని వారు పేర్కొన్నారు. .ఏళ్లుగా ఎదురుచూస్తున్నాం... ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని మా ప్లాట్లకు పూర్తి హక్కులు కల్పించాలి" అని బాధితులు కోరారు.

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు జిపిఆర్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 2000లో గ్రామపంచాయతీ అనుమతితో సుమారు 218 ఎకరాల్లో 70 సర్వే నంబర్లలో శ్రీ సాయినాథ్ గార్డెన్స్ లేఅవుట్‌ను అభివృద్ధి చేసింది. అనంతరం 2002 నుంచి సుమారు 3100 ప్లాట్లను విక్రయించినట్లు సమాచారం. అయితే ప్లాట్ల విక్రయంలో అసలు వివరాలను దాచిపెట్టి, కొన్ని సర్వే నంబర్లను మాత్రమే చూపిస్తూ రిజిస్ట్రేషన్లు చేసి కొనుగోలుదారులను మోసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇక ఇప్పటికే ప్లాట్లుగా విక్రయించిన భూములను వ్యవసాయ భూములుగా చూపిస్తూ బ్యాంకులకు తాకట్టు పెట్టడం, రుణాలు చెల్లించకపోవడంతో వేలం ప్రక్రియలు చేపట్టడం వివాదాస్పదంగా మారింది. ఈ క్రమంలో అక్రమంగా పట్టాదారు పాస్‌బుక్స్ జారీ చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఇటీవల 16-01-2026న డాక్యుమెంట్ నంబర్ 60/2026 ద్వారా అదే భూములను మళ్లీ వ్యవసాయ భూములుగా చూపిస్తూ డబుల్ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలుస్తోంది. కోర్టు ఆదేశాలు అమల్లో ఉన్నప్పటికీ ఈ రిజిస్ట్రేషన్లు జరిపినట్లు బాధితులు చెబుతున్నారు.

అదే విధంగా జనవరి 25న కొందరు వ్యక్తులు యంత్రాలతో లేఅవుట్‌లోకి ప్రవేశించి ప్లాట్ల కాంపౌండ్ గోడలను కూల్చివేయడం స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసింది. కోర్టు ఇచ్చిన ఇంజంక్షన్ ఆదేశాలను కూడా లెక్కచేయకుండా ఈ చర్యలు చేపట్టారని ఆరోపిస్తున్నారు. డెట్ రికవరీ ట్రైబ్యునల్ (DRT) జారీ చేసిన అటాచ్మెంట్ ఆదేశాలు అమల్లో ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్లు జరిపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనలతో ప్లాట్ యజమానులు భారీ ఆర్థిక నష్టం, మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫిర్యాదులు అందజేసిన బాధితులు... అక్రమంగా జారీ చేసిన పట్టాదారు పాస్‌బుక్స్‌ను రద్దు చేసి, డబుల్ రిజిస్ట్రేషన్లను నిలిపివేసి తమ హక్కులను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం సంగారెడ్డి జిల్లాలో సంచలనం సృష్టిస్తుండగా, ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## నేడు బీరప్పగడ్డ డివిజన్‌లో టీకాలు

నాగారం, ఏప్రిల్ 10:-( వాయిస్ టుడే)బీరప్పగడ్డ డివిజన్ లో ఈ నెల 11వ తేదీ శనివారం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీరప్పగడ్డ యువజన నాయకుడు మోతుకుపల్లి రాజేష్ శుక్రవారం తెలిపారు. ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. గర్భిణీ స్త్రీలకు: లి ఒ-1, ఒ-2, పుట్టిన శిశువులకు దీఙ+. 45 రోజులు పెంటా-1. 2వ నెల పెంటా-2. 3వ నెల పెంటా-3. 10వ నెల వీ=-1 బూస్టర్. 17వ నెల వీ=-2 బూస్టర్. అదనంగా విటమిన్-ూా సిరప్. 5వ పుట్టినరోజు ఞూ. 10వ పుట్టినరోజు ఒ. 16వ పుట్టినరోజు. ప్రతి ఒక్కరూ తప్పక హాజరై టీకాలు వేయించుకోవాలని, ఆరోగ్యవంతమైన బీరప్పగడ్డ నిర్మాణం మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీ కో కన్వీనర్ మిద్దెల మల్లేశం గౌడ్



హైద్రాబాద్ (వాయిస్ టుడే):మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీ కో కన్వీనర్ గా చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామానికి చెందిన మిద్దెల మల్లేశం గౌడ్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. కన్వీనర్ గా బొల్లం లింగమూర్తిని ప్రభుత్వం నియమించింది ఈ ఉత్తర్వులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జారీ చేశారు. ఈ సందర్భంగా మిద్దెల మల్లేశం గౌడ్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు నాకు ఈ అవకాశం కల్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ,చైర్మన్ హనుమంతరావు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రమంతటా ఈ నెల 11న జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని మిద్దెల మల్లేశం గౌడ్ పిలుపునిచ్చారు.



## క్రీడలు నిత్య జీవితంలో భాగం కావాలి

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### భానూరులో ఘనంగా ప్రారంభమైన టంగుటూరి అంజయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్

పటాన్చెరు : ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనిషి నిత్య జీవితంలో క్రీడలు భాగం కావాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం భానూరు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య స్మారకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై..ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితాన్ని పేద, కార్మిక, కర్షక వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత నేత టంగుటూరి అంజయ్య అని కొనియాడారు. అంతటి గొప్ప వ్యక్తిని స్మరిస్తూ కిడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత మత్తుపదార్థాల జోలికి వెళ్లకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి. వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, క్రీడా పోటీల నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌ని కలిసిన పటాన్చెరు నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ శివానంద్, వైస్ చైర్మన్ రాజా శేఖర్

పటాన్చెరు నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన శివానంద్, మరియు వైస్ చైర్మన్ రాజా శేఖర్ పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ శివానంద్ మరియు రాజశేఖర్ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యుల ఎన్నికైన శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ లగ్దారం సర్పంచ్ రాజి రెడ్డి, నందిగామ ఉప సర్పంచ్ ,ఆల్విన్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ గొల్ల కృష్ణ యాదవ్, మెట్టు ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ వేర్ కోర్సుల్లో శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ



హైదరాబాద్, ఏప్రిల్ 10: కేంద్ర ప్రభుత్వ ఆమోదిత నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో వివిధ కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల్లో ఆన్లైన్ శిక్షణకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్హత గల అభ్యర్థులు ఆన్లైన్లో ఈ నెల 25వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. కంప్యూటర్ సాఫ్ట్వేర్ రంగంలో రాణించేందుకు అవసరమైన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లార్నింగ్ బిజినెస్ అనలిటిక్స్, దేవోప్స్, ఫుల్ స్టాక్ డెవలప్మెంట్, పైథాన్, డేటా సైన్స్ బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హాకింగ్, ప్రాజెక్ట్ మేనేజ్మెంట్, బ్లాక్ చైన్ వంటి 100కి పైగా కంప్యూటర్ సర్టిఫికేషన్ కోర్సుల్లో ఆన్లైన్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు ప్రధానం చేస్తారు. కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు దేశ విదేశాలలో ఉత్తమ ఉపాధి, ఉద్యోగ అవకాశాలున్నట్లు తెలిపారు. వివరాలకు ఆన్లైన్: www.nationalskillacademy.in వెబ్సైట్ ద్వారా లేదా సెల్ నంబర్: 9505800050 లో సంప్రదించాలని సూచించారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం 11 ఏప్రిల్ 2026



## అమీర్‌పేట్ 1 బ్రాంచ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

జూబ్లీహిల్స్, 10 ఏప్రిల్ (వాయిస్ టుడే) : అమీర్‌పేట్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థ 1వ బ్రాంచ్ విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ (INTSLO) లెవల్–2లో అద్భుత ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా గ్రాండ్ ప్రైజ్ (ల్యాప్‌టాప్), ఫస్ట్ ప్రైజ్ (ట్యాబ్)లను సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రశాంతి కిరణ్ తెలిపారు. అదే బ్రాంచ్‌కు చెందిన విద్యార్థులు 2వ నుంచి 5వ ర్యాంకుల వరకు సాధించి తమ ప్రతిభను నిరూపించారు. మొత్తం 102కి పైగా పతకాలు సాధించగా, కన్సొలేషన్‌తో పాటు 64 ప్రత్యేక బహుమతులు కూడా అందుకున్నారు. మొత్తం 188 మందికి పైగా విద్యార్థులు పతకాలు, మెరిట్ సర్టిఫికెట్లు పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ హరికృష్ణ అభినందించారు. అలాగే ప్రిన్సిపాల్ ప్రశాంతి కిరణ్, అకడమిక్ డీన్ శ్రీకాంత్ గౌడ్, సి బ్యాచ్ ఇంచార్జ్ కళ్యాణి, ఉపాధ్యాయులు ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రశంసించారు.




## అందరికి విద్య, వైద్యం, ఉద్యోగం కోసం సిపిఐ పోరాటం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

నాగారం, ఏప్రిల్ 10:–(వాయిస్ టుడే): ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజున జగతగిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్, అంజయ్య నగర్లో ఇంటింటికి సిపిఐ కరపత్రాన్ని పంచుతూ ప్రజలకు సిపిఐ చేసిన సేవ మరియు సిపిఐ అవశ్యకతను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ సహజ వనరులను ప్రజలందరికి సమానంగా పంపిణీ చేసి అందరికి విద్య, వైద్యం, నివాస సౌకర్యలను ప్రభుత్వమే ఇస్తే సమానత్వం వస్తుందని అలాంటి సమసమాజం కోసం సిపిఐ పోరాడుతుందని అన్నారు. మత, కుల, ప్రాంతం పేరుతో స్వంత ఆస్తులను పెంచుకోవడానికి చేసే రాజకీయ పార్టీలను గుర్తించి సమసమాజ కోసం పోరాటం చేసే సిపిఐ పార్టీ నీ ప్రజలు గుర్తించి సిపిఐ పార్టీని ఆదరించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు,యువజన సంఘం కార్యదర్శి వెంకటేష్, సిపిఐ నాయకులు కృష్ణ వెంకటేష్, కొండయ్య, నర్సయ్య,సంతోష్, సత్యనారాయణ, వెంకట్ మామ, నగేష్, ఇమామ్ పాల్గొన్నారు.



## వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌కు మరోసారి భారీగా నిధుల మంజూరు

### కాలనీ వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

నాగారం, ఏప్రిల్ 10:–(వాయిస్ టుడే): వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. ఏకంగా రూ.1కోటి నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , సీసీ రోడ్లు అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేస్తున్న మందుముల పరమేశ్వర్‌రెడ్డికి ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్, కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే మిగతా కాలనీలలో అభివృద్ధి పనులకు కూడా భారీ నిధులను మంజూరు చేయించనున్నట్లు ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి చెప్పారు. మేడ్చల్ మల్కాజిగిరి కార్పొరేషన్ లోనే వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా తెలిపారు. మంజూరైన నిధులు.. చేపట్టబోయే పనుల వివరాలను ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లోని శ్రీనివాసపురం కాలనీ, స్ట్రీట్ నంబర్ 3 లో రూ.20లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం. శ్రీనివాస్ పురం కాలనీలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం. వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ రామ్ రెడ్డి నగర్ కాలనీ స్ట్రీట్ నంబర్ 9, 8, 3లో రూ.36 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు. వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ విజ్ఞాన్ జోతి హైస్కూల్ నుండి వాసవి నగర్ స్ట్రీట్ నంబర్ 1 వరకు రూ.25 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణాలకు నిధులుమంజూరు చేయించి నాలుగు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి అయా కాలనీ వాసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి నగర్, వెంకట్ రెడ్డి నగర్, వాసవి నగర్ కాలనీ, శ్రీనివాస్ పురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

నాగారం, ఏప్రిల్ 10:–(వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం రాంపల్లి ప్రకృతి కాలనీలో ఒంటరిగా వెళ్తున్న మహిళపై చైన్ స్నాచింగ్ శుక్రవారం జరిగింది. సుమారు 4 తులాల బంగారు గొలుసును దుండగుడు లాక్కొని యాక్టివాపై పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గాజులరామారం ఐఎఎల్‌ఏ పారిశ్రామిక ప్రాంతంలో పారిశుద్ధ్యంపై క్షేత్రస్థాయి పరిశీలన

### – అధికారుల కఠిన ఆదేశాలు



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 10 (వాయిస్ టుడే): గాజులరామారం సర్కిల్లోని ఉన్నటువంటి టీఎస్ఐఐసి (ఐఎఎల్ఎ) పారిశ్రామిక పరిశ్రమలుకు సంబంధించిన వివరాలు కొరకు డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ , సిబ్బంధి మరియు ఐ ఎ ఎల్ ఎ కమిషనర్ శ్రీవాణి అధికారులు మరియు సిబ్బందితో పారిశుద్ధ్య నిర్వహణ మరియు ఆస్తి పన్నులు స్వీకరణ విశయంపై క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగినది . మరియు పారిశుద్ధ్యం నిర్వహనంలో ఎటువంటి కాలయాపన మరియు నిర్లక్ష్యం వహించరాధాని క్షేత్రస్థాయి పరిశీలనలో సిబ్బంధికి సూచించారు. రహదారులుపై చెత్త చెదరాలు తొలగించుటకు మరియు మున్ముంధు ఆ ప్రాంతాలు లో చెత్త వేయకూడదు అని ఫీల్డ్ స్టాఫ్ సిబ్బంధికి సూచించారు . ఎవరయినా చెత్త వేసినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని మరియు జరిమానాలు విధించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ , ఐ ఎ ఎల్ ఎ కమిషనర్ శ్రీవాణి , సి.ఎం.సి డి వై .ఈ ఈ ( ఎస్ డబ్ల్యు ఎం ) నిఖిల్ రెడ్డి మరియు సి.ఎం.సి అధికారులు మరియు ఐ ఎ ఎల్ ఎ అధికారులు సిబ్బంధి పాల్గొన్నారు.



## డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### కాంగ్రెస్ DCC అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆహ్వానం

నాగారం, ఏప్రిల్ 10:–(వాయిస్ టుడే) : కీసర మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబ సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఈ నెల 14న నిర్వహిస్తున్న నేపథ్యంలో కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధానకార్యదర్శి మంచాల సంజీవ, కోశాధికారి రొండ్ల మహేష్ కాంగ్రెస్ పార్టీ నేతలు కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ను శుక్రవారం కలిసి ఆహ్వానించడం జరిగింది.. కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల కృష్ణ యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, మేడ్చల్ ఆర్యవైశ్య మహాసభల అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్త, మండల బిసి సెల్ అధ్యక్షుడు చిక్కుడు రమేష్, ఎస్సి సెల్ చినింగని నర్సింహ, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దం మల్లేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ తటాకం లక్ష్మణ్ , వార్డు సభ్యులు ముద్దం వెంకటేష్ యాదవ్, శీలం మల్లేష్, నాయకులు పిన్నింటి కృష్ణా రెడ్డి, వేణు చారి పాల్గొన్నారు.



## మేడిపల్లి నూతన తహసీల్దార్‌గా వెంకటనర్సిహారెడ్డి

నాగారం, ఏప్రిల్ 10:–(వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండల నూతన తహసీల్దార్‌గా ఎం. వెంకట నర్సింహా రెడ్డి బదిలీ పై వచ్చారు. శుక్రవారం ఆయన తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన ఆయనను మండల రెవెన్యూ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ?ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ అయిన తుంగతుర్తి రవి, మాజీ మేయర్ అమర్ సింగ్ నూతన తహసీల్దార్‌కు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. మండల పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారంలో తహసీల్దార్ చొరవ చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అనంత్ రెడ్డి, బుచ్చి యాదవ్, బండారు రవీందర్, ఈశ్వర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, పెంటయ్య, పార్టీ సీనియర్ నాయకులు మోహన్ కుమార్, మణిరం నాయక్, తవిటి ప్రశాంత్, ఖాజా, తిరుపతి రెడ్డి, శివ, మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజయ్ రెడ్డి, ఉదయ్ రాజ్ గౌడ్,బద్దం సాయి, వీరయ్య, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఎల్ ఓ సి మరియు ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 10(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎన్ ఎల్ బి నగర్ కి చెందిన కిషోర్ కుమార్ రెండు లక్షల యాభైవేల ఎల్ఓసి తో పాటు అనారోగ్యం కారణంగా చికిత్స చేయించుకున్న యాస్మిన్ బేగం,వక్క సునీత, అడక్కని సోని, జెషిత రెండు లక్షల రూపాయల సీఎంఆర్ చెక్కులను మొత్తంగా నాలుగు లక్షల యాభైవేల (4.50) రూపాయలు విలువైన సిఎంఆర్ ఎఫ్ చెక్కులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కూన శ్రీనివాస్ గౌడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ళిసీఎంర్ఫ్ రి అనేది మధ్యతరగతి నిరుపేద ప్రజలకు ఆర్థిక అవసరాన్ని తీర్చే ఒక గొప్ప కార్యక్రమం అని తెలియజేశారు, నియోజకవర్గం పరిధిలో నిరుపేదలు అనారోగ్యం బారిన పడి చికిత్స చేయించుకున్నట్లయితే వాటికి సంబంధించిన రసీదులను తమ కార్యాలయంలో అందజేసి ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజాపాలన సంక్షేమ పథకాలు అర్హులందరికీ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సెల్ టవర్ నిర్మాణం నిలిపివేయాలి

### సెల్ టవర్ వల్ల ఆరోగ్య సమస్యలపై స్పందించిన మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

నాగారం, ఏప్రిల్ 10:–(వాయిస్ టుడే): ఈసీ నగర్‌లో ఇటీవల ఏర్పాటు చేసిన సెల్ టవర్‌పై కాలనీ వాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ స్పందించి సెల్ టవర్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు మరియు ఇతర అనర్థాల గురించి సెల్ టవర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ గౌడ్ మరియు వారి బృందానికి వివరించారు. ఈసీ నగర్‌లో సుమారు 70 శాతం మంది సీనియర్ సిటిజన్లు నివసిస్తున్నందున వారి ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని బొంతు శ్రీదేవి యాదవ్ కాలనీ వాసుల సంతకాలను సేకరించి చర్లపల్లి సీఐకి వినతిపత్రాన్ని శుక్రవారం అందజేశారు. దీనిపై సీఐ సానుకూలంగా స్పందించగా బోర్డు సభ్యులు ఒక వారం రోజుల గడువు కోరారు. అలాగే కాలనీలో మరో రెండు టవర్స్ కూడా ఇండ్ల మధ్యలో ఉండటంతో, వాటిని కూడా తొలగించేలా చర్యలు తీసుకోవాలని బొంతు శ్రీదేవి యాదవ్ సూచించారు. నివాస ప్రాంతాల్లో సెల్ టవర్స్ ఏర్పాటు చేయకుండా, ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే ఏర్పాటు చేయాలని అధికారులకు ఆమె సూచించారు. ఈ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్న బొంతు శ్రీదేవి యాదవ్ కి కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## కౌసల్య కాలనీలో రూ.60 లక్షల రోడ్డు పనులకు శంకుస్థాపన: స్థానికులకు ఊరట



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 10(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజా సమస్యలను కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, ఆయన సానుకూల స్పందనతో బాచుపల్లి ప్రాంతం నిజాంపేట్ పరిధిలోని , కౌసల్య కాలనీలో హెచ్ఎల్‌జి హాస్పిటల్ నుండి సూర్యా గ్లోబల్ స్కూల్ వరకు రూ.60 లక్షల జిహెచ్ఎంసి నిధులతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిజాంపేట్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ రోడ్డు నిర్మాణంతో కౌసల్య కాలనీ వాసులకు, విద్యార్థులకు మరియు రాకపోకలకు పెద్ద ఎత్తున ఉపశమనం కలగనుంది. అనంతరం కౌసల్య కాలనీ వాసులు, ఈ అభివృద్ధి పనులకు చొరవ చూపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమంతన్న , అలాగే ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## దుండిగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 10(వాయిస్ టుడే): దుండిగల్ మున్సిపాలిటీ , 27వ వార్డ్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి వారిని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కటకం విరేష్ , అమర్ నాయక్ , రవి నాయక్ , ప్రభు తదితరులు పాల్గొన్నారు.



## జీడిమెట్ల డివిజన్ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ శిక్షణ మహాభియాన్ కార్యక్రమం

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 10(వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ(బీజేపీ) జాతీయ(మండల/డివిజన్)స్థాయి లో జరుగుతున్న ప్రశిక్షణ (బీజేపీ ట్రైనింగ్ క్యాంపు)లో భాగంగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 24 గంటల శిక్షణ తరగతులు విజయవంతంగా నిర్వహించిన కార్యక్రమం లో జీడిమెట్ల డివిజన్ బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి 24 గంటల శిక్షణ తరగతుల లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక



# మన ఇసుక వాహనం విధానాన్ని వినియోగించుకోవాలి

**నిర్మాణదారులు మన ఇసుక వాహనం వెబ్సైట్, అప్లికేషన్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

**మన ఇసుక వాహన విధానంపై తహసీల్దార్లు,**

**మైనింగ్, వివిధ శాఖల అధికారులతో సమీక్ష**



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 10 (వాయిస్ టుడే): రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వం ఇసుక తరలింపు లో పారదర్శకత కోసం అమలు చేస్తున్న మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానాన్ని గృహ, ప్రభుత్వ పనుల నిర్మాణదారులు వినియోగించు కోవాలనిరాజన్న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం, మొబైల్ అప్లికేషన్, ఇసుక బుకింగ్స్ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మైనింగ్ అధికారి, తహసీల్దార్లు, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారితో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం, మొబైల్ అప్లికేషన్ ఎన్ని బుకింగ్స్ వచ్చాయి అనే అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సెంటర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యం లో రూపొందించిన మన ఇసుక వాహనం వెబ్సైట్, అప్లికేషన్ లో ఇందిరమ్మ ఇండ్లు, సొంత గృహ, ప్రభుత్వ పనుల నిర్మాణదారులు జిల్లాలోని 15 ఇసుక రీచ్ ల నుంచి ఇసుక బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. నిర్ణీత పత్రాలు జత చేసి.. ఆన్లైన్ విధానం ద్వారా సులభంగా బుకింగ్ చేసుకునే వీలు ఉందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇసుక తరలింపులో నేరుగా కూపన్లు ఇచ్చే విధానం నుంచి ఆన్లైన్ ద్వారా పొందే విధానం అమలు చేస్తున్నామని వివరించారు. మన ఇసుక వాహనం విషయమై సమాచారం, వివరాలు తెలుసుకునేందుకు టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉందని, 040- 23120421/ 83339 23732 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు. అలాగే మెయిల్ ఐడీ ఫ్టవశ్రీజూ౦వంన్.౦ఎఅజఏఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అధికారి జారీ చేసిన ధృవపత్రం జత చేయాలని, ఇతర ఇంటి నిర్మాణానికి సంబంధిత పంచాయతీ కార్యదర్శి లేదా సంబంధిత అధికారి జారీ చేసిన ఇంటి నిర్మాణ అనుమతి పత్రాలు, ప్రభుత్వ పనులకు సంబంధిత కార్య నిర్వహణ ఇంజనీర్ జారీ చేసిన అనుమతి పత్రం జత చేయాలని సూచించారు. నిర్మాణదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు, తహసీల్దార్లు, ఇసుక రీచ్ ఆఫీసర్ తమ ఆన్లైన్ లాగిన్లోకి వచ్చిన ఇసుక బుకింగ్స్ ఎప్పటికప్పుడు జాగ్రత్త గా పరిశీలిం చాలని ఇసుక తరలించేందుకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. జిల్లా లో వివిధ ప్రభుత్వ పనుల కోసం ఆయా నిర్మాణదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేలా ఇంజనీర్లు సూచనలు చేయాలని సూచించారు. ప్రతి నిర్మాణ పనికి ఇసుక కోసం ఆన్లైన్ లోనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ఈ సమావేశం లో సిరిసిల్ల,వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.




## ముద్దసాని దామోదర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం : ప్రణవ్

హుజురాబాద్, ఏప్రిల్ 10 (వాయిస్ టుడే): మాజీ మంత్రి, దివంగత నేత, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే టైగర్ గా పేరొందిన ముద్దసాని దామోదర్ రెడ్డి విగ్రహ ఏర్పాటును జమ్మికుంట వీణవంక రహదారిలో ఏర్పాటు చేస్తామని సంచలన ప్రకటన చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. గురువారం కరీంనగర్ పట్టణ పరిధిలోని సదాశివపల్లిలో 14వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు కార్యక్రమానికి ఆయన హజరయ్యారు. కార్యకర్తలకు అపదవస్తే ఆదుకునే నేతగా,పని విషయంలో ఎంత నిబద్ధతగా ఉంటాడో ప్రజలందరికీ తెలిసిందే. ఆయన విగ్రహ ఏర్పాటు ప్రకటనతో అప్పటి కమలాపూర్ నియోజకవర్గ నాయకులతో పాటు ప్రస్తుతం ఉన్న హుజూరాబాద్ నియోజకవర్గ నాయకులు,రాజకీయాలకు అతీతంగా దామోదర్ రెడ్డిని అభిమానించే ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో నుండే విగ్రహ ఏర్పాటు కావాలని ఆయన అభిమానులు కోరుకోగా 14 సంవత్సరాల తర్వాత తొలి ప్రకటన ప్రణవ్ చేయడం రాజకీయాల్లో శుభపరిణామం. ఈ విగ్రహ ఏర్పాటుతో ఆయన గొప్పతనం నేటి యువతరానికి తెలుస్తుందని ప్రణవ్ అన్నారు.



## విగ్రహావిష్కరణల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, ఏప్రిల్ 10(వాయిస్ టుడే): మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పక్కన మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ ఏర్పాట్లను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు. మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్, భారత ఉప రాష్ట్రపతి బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలను నెలకొల్పినప్పటికీ అనుమతులు లేని కారణంగా ఆవిష్కరణకు నోచుకోవడం లేదు. అయితే రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తోపాటు సంబంధిత అధికారులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కలిసి గట్టి ప్రయత్నాలు చేయడంతో ఎట్టకేలకు విగ్రహాల ఆవిష్కరణలకు అనుమతులు లభించాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విగ్రహాల ఆవిష్కరణలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వారం రోజుల్లో అన్ని హంగులతో పనులు పూర్తి చేసి ఘనంగా విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోరపల్లి రమణారెడ్డి,మామిడి అనిల్ కుమార్, పోలు రాము,రమేశ్,మాతంగి లక్ష్మణ్, సముద్రాల లక్ష్మణ్,ఒగ్గు దామోదర్ ఉన్నారు.

## పూలే ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా బొల్లం లింగమూర్తి పటేల్




కరీంనగర్,ఏప్రిల్ 10(వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వం హైదరాబాదులో అధికారికంగా నిర్వహించబోయే మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలకు రాష్ట్ర ఉత్సవ కమిటీలో కరీంనగర్ కు చెందిన తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్ ని రాష్ట్ర ఉత్సవ కమిటీలో రాష్ట్ర కన్వీనర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బొల్లం లింగమూర్తి మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర బీసీ,రవాణా శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చైర్మన్ హనుమంతరావు,మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్, తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ లకు నన్ను గుర్తించి నాకు ఈ బాధ్యత అప్పజెప్పినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. బీసీలపై సమస్యలపై పోరాటం చేసినందుకు నిరంతరం బీసీ సమస్యలపైనే నిరంతర ప్రక్రియ వాళ్ళనే నాకు ఈ గౌరవం దక్కడం హర్షణీయమని అన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న సినీ నటుడు సాయి ధర్మ తేజ్






వేములవాడ, ఏప్రిల్ 10 (వాయిస్ టుడే); ప్రసిద్ధ పుణ్య క్షేత్ర మైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం అయిన శ్రీ భీమేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ నటుడు సాయి ధర్మ తేజ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో కోడె మొక్కును చెల్లించుకున్నారు. పూజల అనంతరం ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. దర్శనం అనంతరం సాయి ధర్మ తేజ్ మాట్లాడుతూ,వేములవాడ లోని శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. తనకు ఆలయ అధికారులు, పోలీసులు, పాత్రికేయ మిత్రులు సహకరించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారి ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని, స్వామి దర్శనం అనంతరం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**సన్నబియ్యం పంపిణీ పరిశీలన**



రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 10 (వాయిస్ టుడే): సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చౌక ధరల దుకాణంలోరాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికం గా తనిఖీ చేశారు. సిరిసిల్ల పట్టణం లోని రాజీవ్ నగర్ లో ఉన్న చౌక ధరల దుకాణం లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి.. ఆన్లైన్ లో లబ్దిదారుల వివరాల నమోదు సన్న బియ్యం పంపిణీని పరిశీలించారు. ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేయాలని ఇప్పటికే అన్ని చౌక ధరల దుకాణాలకు అందించింది. ఈ సందర్భంగా పలువురు రేషన్ కార్డుల లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఇప్పటిదాకా ఎందరు లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకువెళ్ళారు? పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రేషన్ డీలర్ ను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. పరిశీలనలో సిరిసిల్ల డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## హిందువుల ఆరాధ్యదైవం గోమాత

**తెలంగాణ లౌఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్**



హైదరాబాద్, ఏప్రిల్ 10: హిందువుల ఆరాధ్య దైవం గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించి సంరక్షించాలని తెలంగాణ గో సంరక్షణ, అధ్యాత్మిక, సేవా సంస్థలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శుక్రవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ లౌఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్, ట్రస్టీ, తరుణ్ మెహతా, చైతన్య మహా ప్రభు, మహా భారత్ ఫౌండేషన్ ప్రధానకార్యదర్శి ఏబీ చైతన్యదాస్, గీతాష్ జీ, శ్రీనివాస్ రావు, మనీషా మెహతా, గోపినాథ్, డాక్టర్ రోహిత్ కాలే, వినయ్ కృష్ణదాస్, కృష్ణ మురళి, దేవదాసి తదితరులు మాట్లాడారు. భారతీయులు గోమాతను విశిష్ట దేవతగా కొలుస్తారన్నారు. గోమాతలో అనేకమైన శక్తులు ఉన్నాయన్నారు. గో సంరక్షణ, భగవద్గీత, సనాతన ధర్మం వ్యాప్తి, ఆధ్యాత్మిక జాగృతి కోసం త్వరలో గచిబౌలి స్టేడియంలో ఛారిటీ క్రికెట్ మ్యాచ్, సంగీత కచేరీని నిర్వహించనున్నట్లు వారు ప్రకటించారు. సనాతన ధర్మం, విలువలతో స్వర్ణ భారత్ను స్థాపించి ప్రపంచ శాంతిని పరిరక్షించడమే లక్ష్యంగా పనిచేస్తామని వారు తెలిపారు.

## అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించుకుందాం

**అన్ని పార్టీల నాయకులతో సమావేశం**
**- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్**



జమ్మికుంట, ఏప్రిల్ 10 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న పురస్కరించుకొని పట్టణం లోని అన్ని పార్టీల తో సమావేశమైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఏర్పాట్లకు పట్టణ పరిధిలోని ఆల్ పార్టీ,అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల యొక్క సూచనలు సలహాలు స్వీకరించడం జరిగింది అని, తదనుగుణంగా ఏర్పాట్లు చేస్తామని, మా పాలకవర్గం రాజకీయపార్టీలకు కులమతాలకు అతీతంగా అనునిత్యం జమ్మికుంట పట్టణ ప్రజలకోసం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్స్ మరియు పట్టణ అన్ని రాజకీయ పార్టీల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు పూర్తి : ఆలయ చైర్మన్ రామారావు

ఇల్లందకుంట, ఏప్రిల్ 10 (వాయిస్ టుడే): అపర భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇల్లందకుంట బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు కార్యక్రమం శుక్రవారం రోజు నిర్వహించారు. మార్చి 17 నుంచి ఏప్రిల్ 10 తేదీ వరకు 24 రోజుల హుండీ ఆదాయం 20,39,551 రూపాయలు, మిశ్రమ బంగారం 6 గ్రాములు, మిశ్రమ వెండి 225 గ్రాములు రావడం జరిగింది అని ఆలయ చైర్మన్ తెలియజేశారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం కరీంనగర్ డివిజన్ పరిశీలకులు పి.సత్యనారాయణ పర్యవేక్షణలో జరిగినది. ఈ కార్యక్రమంలో అర్చకులు శేషం వంశీధరాచార్యులు, మడికొండ నవీన్ కుమార్ శర్మ , ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల సుధాకర్, సిబ్బంది మోహన్,మల్లారెడ్డి, సురేందర్ రావు, రమేష్,రాజు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన రద్దు చేయాలి

**జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

హుజురాబాద్, ఏప్రిల్ 10 (వాయిస్ టుడే): హుజురాబాద్‌లో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం రోజు జిల్లా కలెక్టర్ ని కలిసి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల కేవలం హుజురాబాద్ మండలం,పట్టణ ప్రజలకే కాకుండా చుట్టుపక్కల ఉన్న సైదాపూర్, కేశాపట్నం, మానకొండూర్ భీమదేవరపల్లి మండలాల ప్రజలు మరియు రైతులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. డంపింగ్ యార్డ్ కారణంగా గాలి, నీరు, భూమి కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని, ముఖ్యంగా రైతుల వ్యవసాయ భూములు, పంటలు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం, రైతుల భవిష్యత్తు మరియు పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా హుజురాబాద్‌లో ఏర్పాటు చేయాలనుకుంటున్న డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని కలెక్టర్ ని కోరారు. ఎమ్మెల్యే వెంట ఎస్ సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చెర్మన్ ప్రశాంత్ కుమార్, కౌన్సిలర్ రవీందర్ రావు రాజపల్లి సర్పంచ్ మల్లరెడ్డి,మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి మాజీ పి ఏ సి ఎస్ చెర్మన్ కొండల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రమేష్, ఉప సర్పంచ్ సతీష్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
శనివారం 11 ఏప్రిల్ 2026

# రోడ్డు ప్రమాదాల నియంత్రణే ప్రథమ లక్ష్యం

### అరైవ్ అలైవ్ కార్యక్రమం విజయవంతానికి ప్రత్యేక కృషి

### ప్రతి ఒక్కరు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా




కరీంనగర్,ఏప్రిల్ 10(వాయిస్ టుడే): జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణే ప్రథమ లక్ష్యంగా వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రత్యేక కృషి చేస్తున్నామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణలో కరీంనగర్ జిల్లా రోల్ మోడల్ గా నిలుస్తుందని తెలిపారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం,ఆర్ అండ్ బి,ఆర్టీసీ,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ర్యాష్ డ్రైవింగ్,మద్యం తాగి వాహనాలు నడపడం ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం మానవ తప్పిదాల వల్లే అత్యధికంగా రోడ్డు ప్రమాదాలుజరుగుతున్నాయని సిపి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 13వ తేదీ నుంచి అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని చేపడుతున్నదని పేర్కొన్నారు. ఇందులో ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించడమే లక్ష్యంగా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తామని ట్రాఫిక్ రూల్స్ పై గ్రామాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి చైతన్యవంతులను చేస్తామని తెలిపారు.పక్క ప్రణాళికతో మండలాలు గ్రామాల వారికి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రజలందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో అత్యధికంగా మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ట్రాఫిక్ రూల్స్ వాహనదారులు పాటించాలని కోరారు.విధిగా హెల్మెట్ సీటు బెల్టు తోపాటు ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు.

జిల్లాలో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్న ప్రాంతాల్లో పోలీసు ఆర్ అండ్ బి ఇతర శాఖల అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అన్ని శాఖల అధికారులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రత్యేక కృషి చేయాలన్నారు.గ్రామాలు మండలాల వారిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.ప్రజలందరికీ రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సామాజికంగా బాధ్యత మరింత పెరిగేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తామన్నారు.పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ వాహనదారులు ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు.వాహనదారులు హెల్మెట్ సీటు బెల్టు ధరించాలని మద్యం తాగి వాహనాలు నడపవద్దని పేర్కొన్నారు.అరైవ్ అలైవ్ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.

మొదటిరోజు (13వతేది సోమవారం)ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు.ప్రజలకు ప్రమాదాల నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు 14వ తేదీన బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహాల వద్ద వాహనదారులు, విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా సామూహిక ప్రమాణ స్వీకార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.15వ తేదీన ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి,అక్కడ తక్షణమే హెచ్చరిక బోర్డులు,జీబ్రా క్రాసింగ్స్ రోడ్ మార్కింగ్స్‌ను పునరుద్ధరించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు.16వ తేదీన పాఠశాలల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు, చిన్నతనం నుంచే ట్రాఫిక్ క్రమశిక్షణ అలవడేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఆటో,బస్సు,లారీ డ్రైవర్లకు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి,హెల్మెట్ సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతను వివరించాలన్నారు. 17వ తేదీన ప్రమాదం జరిగిన మొదటి గంట (గోల్డెన్ అవర్)లో బాధితులకు అందించాల్సిన ప్రాథమిక చికిత్స, సహాయంపై ప్రజలకు వివరించాలని తెలిపారు. అదేవిధంగా 17వ తేదీన కరీంనగర్ పోలీస్ పోలీసు పేరేడ్ గ్రౌండ్లో పెద్ద ఎత్తున కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు.18వ తేదీన వారంలో ఒక రోజు ట్రాఫిక్ ఉల్లంఘనపై జరిమానాలు విధించకుండా,కేవలం కౌన్సెలింగ్ ద్వారా వాహనదారుల్లో మార్పు తీసుకురావడం జరుగుతుందని సిపి తెలిపారు. రహదారి భద్రత అనేది కేవలం పోలీస్ బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడి ప్రధాన బాధ్యత అని సిపి పేర్కొన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ వెంకటరమణ,డిఎంహెచ్వో వెంకటరమణ,డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి,ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్,ట్రాఫిక్ ఏసిపి యాదగిరి స్వామి,ఆర్టీసీ,ఆర్ అండ్ బి,విద్యాశాఖ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## ఆయుష్ మెగా క్యాంప్‌ను ప్రారంభించిన డిఎంహెచ్ఓ

కరీంనగర్,ఏప్రిల్ 10 (వాయిస్ టుడే): ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ నగరంలోని రామనగర్‌లో ఉన్న ఆయుష్ హాస్పిటల్‌లో నిర్వహించిన ఆయుష్ మెగా హెల్త్ క్యాంప్ ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధా సందర్శించారు.ఈ సందర్భంగా వారు క్యాంప్‌లో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి,ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఆయుష్ వైద్య విధానాల ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత విస్తృతంగా అందించేందుకు ఇలాంటి హెల్త్ క్యాంపులు ఉపయోగపడతాయని తెలిపారు.క్యాంప్‌లో రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులు పంపిణీ చేయబడినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్కబ్ సుల్తానా డాక్టర్ శేఖర్ డాక్టర్ సదానందం ప్రవీణ్ వైద్య సిబ్బంది, ఆయుష్ వైద్యులు,ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ యజ్ఞ వరాహ స్వామి హిందూ సమ్మేళనం

కరీంనగర్,ఏప్రిల్ 10(వాయిస్ టుడే): పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ,గాయత్రి నగర్ బస్తిల హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది.శ్రీ యజ్ఞ వరాహస్వామి హిందూ సమ్మేళనం పేరిట నిర్వహించిన ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులు,వక్తలుగా సి ఎ చోళ్ళేటి రమేష్( అధ్యక్షులు), అన్నదానం సుబ్రహ్మణ్యం ,శ్రీ శ్రీ శ్రీ ఆత్మరాం సురేష్ మహారాజ్,డాక్టర్ నీలిమ జిల్లా సంఘ్ చాలాక్ నిరంజనచారి హాజరై మాట్లాడారు.సమాజంలో కులాల పేరుతో విభజన పెరుగుతున్న నేపథ్యంలో హిందువులు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.దేశభక్తి,జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు. విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో ఐక్యత అత్యంత అవసరమని,అదిశగా హిందువులంతా ఐక్యమత్యంతో ఉండాలన్నారు.హిందూ సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడమే లక్ష్యంగా హిందూ సమ్మేళనాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ సమ్మేళనంలో హౌసింగ్ బోర్డ్,గాయత్రి నగర్ ప్రజలు, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.



## కరీంనగర్ నూతనంగా ఎన్నికైన డిప్యూటీ మేయర్ మరియు కార్పొరేటర్లకు ఘన సన్మానం

కరీంనగర్,ఏప్రిల్ 10(వాయిస్ టుడే): నగరపాలక సంస్థ పరిధిలో నూతనంగా గెలుపొందిన డిప్యూటీ మేయర్ మరియు పలువురు కార్పొరేటర్లను కరీంనగర్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.కరీంనగర్ క్లబ్‌లో సభ్యులుగా ఉంటూ,ప్రజా సేవలో భాగంగా ఎన్నికల్లో విజయం సాధించినందుకు గుర్తింపుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు,సర్దార్ రవీందర్ సింగ్ (58వ డివిజన్ కార్పొరేటర్), రాజేందర్ మల్లికార్జున(46వ డివిజన్ కార్పొరేటర్),బారి శ్రీలేఖ - జితేందర్ (62వ డివిజన్ కార్పొరేటర్),సాగాని కొమురయ్య (10వ డివిజన్ కార్పొరేటర్),ఆకుల నందినీ - ఉదయ్,(7వ డివిజన్ కార్పొరేటర్) శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలతో గౌరవించారు.ఈ సన్మాన కార్యక్రమంలో కరీంనగర్ క్లబ్ సెక్రటరీ వెంకట్,కార్యవర్గ సభ్యులు మనోహర్ రావు,గోపాల్ రావు, రాజేందర్,రమేష్ రెడ్డి,సభ్యులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో రహదారిపై గ్రానైట్ లారీ బోల్తా

### విద్యుత్ స్తంభం విరిగి తప్పిన ప్రమాదం

కరీంనగర్ రూరల్,ఏప్రిల్ 10(వాయిస్ టుడే): కొత్తపల్లి మండలం కమాన్ పూర్ వద్ద వేముల వాడ ప్రధాన రహదారిపై గ్రానైట్ లారీ అదుపు తప్పి ప్రక్కనే ఉన్న 133 కె వి విద్యుత్ స్తంభాన్ని గుద్ది బోల్తా పడింది.గ్రానైట్ లారీని ఆర్టిసి బస్సు ఓవర్ టేక్ చేస్తూ వాహనానికి దారి ఇవ్వకపోవడంతో లారీ అదుపు తప్పి రోడ్డుకు అవతలి వైపున ఉన్న 133 కె వి విద్యుత్ స్తంభాన్ని గుద్ది లారీపై గల గ్రానైట్ రాయి రోడ్డుకు అవతల పడటంతో పెద్ద ప్రమాదం తప్పింది.గ్రానైట్ లారీ డ్రైవర్లకు కాకుండా ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు కూడా కౌన్సిలింగ్ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.



## ఎట్టకేలకు గూడెం దళితుల భూసమస్య పరిష్కారం

### హామీ నిలుపుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్,ఏప్రిల్ 10(వాయిస్ టుడే): బెజ్జంకి మండలం గూడెం గ్రామానికి చెందిన 35 మంది దళితులకు సంబంధించిన భూసమస్య పరిష్కారానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇచ్చిన హామీని నిలుపుకున్నారు.గత బీఆర్ఎస్ హయాంలో ఈ గ్రామ పరిధిలో గల 63.18 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి 35 మంది లబ్ధిదారులకు భూమి రిజిస్ట్రేషన్ చేశారు.అయితే గత 8 సంవత్సరాలుగా భూసర్వే, మ్యుటేషన్ పెండింగ్ లో పెట్టడంతో ఆ భూములు వారికి దక్కకుండా పోయాయి.ఈ సమస్యను అసెంబ్లీ ఎన్నికల సమయంలో గూడెం గ్రామానికి ప్రచారానికి వచ్చిన సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి ఆర్టిఐ ప్రచార కమిటీ చైర్మన్ రాసూరి మల్లికార్జున్ తీసుకువెళ్లారు.సమస్య తీవ్రతను తెలుసుకున్న కవ్వంపల్లి ఎమ్మెల్యేగా గెలిపిస్తే తప్పకుండా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా,ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దళితుల సమస్య పరిష్కారానికి పూనుకున్నారు.అందులో భాగంగానే జిల్లా కలెక్టర్ తో పాటు రెవిన్యూ యంత్రాంగాన్ని సమన్వయం చేసి గూడెం భూ లబ్ధిదారులకు ముటేషన్, భూసర్వే చేయించిన మీదట ఆ భూములపై సదరు దళితులకు హక్కు కల్పిస్తూ వాటి స్వాధీనపర్చారు.దీంతో చాలా కాలంగా అపరిష్కృతంగా ఉంటున్న దళితుల భూసమస్యకు ఎట్టకేలకు పరిష్కారమైంది. దీంతో గూడెం దళితులకు ఇచ్చిన హామీని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి నిలుపుకున్నట్టయింది.ఇదిలా ఉండగా,గూడెం దళితుల భూసమస్యను పరిష్కారానికి పాటుపడి మాట నిలుపుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను ఆర్టిఐ ప్రచార కమిటీ చైర్మన్ రాసూరి మల్లికార్జున్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి,దళిత సంఘాల నాయకులు సముద్రాల లక్ష్మణ్, రెడ్డిగాని రాజు,మామిడి అనిల్, మీసాల అంజయ్య,బోయిని కొమురయ్య,ఎలుక రాజు,మాతంగి లక్ష్మణ్,కన్నం లక్ష్మణ్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.




## రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు అధికారులు సహకరించాలని ఎక్కడ కూడా ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలి

### సి జి ఆర్ ఎఫ్, టి జీ ఎన్ పీ డీ సీఎల్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ

బోయినపల్లి ఏప్రిల్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించగా ఆయాగ్రామల సర్పంచులు రైతులు పాల్గొని సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా చివరి పంటకు విద్యుత్కు ఎలాంటి ఆటంకం రాకుండా చూడాలని అధికారులకు సూచించారు సమస్య వస్తే వెంటనే పరిష్కరించేలా సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. తమకు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. వేసవి దృష్ట్యా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చేస్తామని అన్నారు ఎక్కడ కూడా అంతరాయం కలుగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎన్పీడీసీఎల్ టెక్నికల్ మెంబర్ సలేంద్ర రామకృష్ణ,ఫైనాన్స్ మెంబర్ షేర్ల సత్యనారాయణ,సి జి ఆర్ ఎఫ్ నాల్గవ మెంబర్ మర్రిపెల్లి రాజా గౌడ్,అధికారులు,సిబ్బంది,సర్పంచ్ లు రైతులు ఉన్నారు.

## మన ఇసుక వాహనం విధానాన్ని వినియోగించుకోవాలి

### నిర్మాణదారులు మన ఇసుక వాహనం వెబ్సైట్, అప్లికేషన్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు




బోయినపల్లి ఏప్రిల్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి) : ప్రభుత్వం ఇసుక తరలింపులో పారదర్శకత కోసం అమలు చేస్తున్న మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానాన్ని గృహ, ప్రభుత్వ పనుల నిర్మాణాదారులు వినియో గించుకోవాలని తహసిల్దార్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం, మొబైల్ అప్లికేషన్, ఇసుక బుకింగ్స్ తదితర అంశాలపై బోయినపల్లి మండల కేంద్రంలో మైనింగ్ ఎండి క్రాంతి కుమార్, తహసీల్దార్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, జిపిఓ ,ట్రాక్టర్ యూనియన్ లకు అవగాహన కల్పించారు. మాట్లాడుతూ సెంటర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన మన ఇసుక వాహనంలి వెబ్సైట్, అప్లికేషన్ లో ఇందిరమ్మ ఇండ్లు, సొంత గృహ, ప్రభుత్వ పనుల నిర్మాణాదారులు జిల్లాలోని 15 ఇసుక రీచ్ ల నుంచి ఇసుక బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. నిర్ణీత పత్రాలు జత చేసి.. ఆన్లైన్ విధానం ద్వారా సులభంగా బుకింగ్ చేసుకునే వీలు ఉందని వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇసుక తరలింపులో నేరుగా కూపన్లు ఇచ్చే విధానం నుంచి ఆన్లైన్ ద్వారా పొందే విధానం అమలు చేస్తున్నామని వివరించారు. మన ఇసుక వాహనం విషయమై సమాచారం, వివరాలు తెలుసుకునేందుకు టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉందని, 040- 23120421/ 83339 23732 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు. అలాగే మెయిల్ ఐడీ helpdesk.tsmiv@cgg.gov.in ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అధికారి జారీ చేసిన ధృవపత్రం జత చేయాలని, ఇతర ఇంటి నిర్మాణానికి సంబంధిత పంచాయతీ కార్యదర్శి లేదా సంబంధిత అధికారి జారీ చేసిన ఇంటి నిర్మాణ అనుమతి పత్రాలు, ప్రభుత్వ పనులకు సంబంధిత కార్య నిర్వహణ ఇంజనీర్ జారీ చేసిన అనుమతి పత్రం జత చేయాలని సూచించారు. నిర్మాణదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఇసుక రీచ్ ఆఫీసర్ తమ ఆన్లైన్ లాగిన్లోకి వచ్చిన ఇసుక బుకింగ్స్ ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పరిశీలించాలని, ఇసుక తరలించేందుకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ రెడ్డి,మైనింగ్ ఎండి క్రాంతి కుమార్, ఆర్ ఐ మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బూరుగు పల్లిలో గల నారాయణపూర్ కాలువ పనులను వేగంగా పూర్తి చేయాలి

### లేకుంటే రైతులపక్షాన ఉద్యమిస్తాం..

### వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ..



బోయినపల్లి ఏప్రిల్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి) : మండలంలోని బూరుగు పల్లి లో గల నారాయణ పూర్ కాలువ పనులను వేగంగా పూర్తి చేయాలని వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. గత కొంతకాలంగా ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా మధ్యలోనే కాల్వ పనులు ఆగిపోయాయని దాని ద్వారా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించి త్వరితగతిన పనులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నారాయణపూర్ కుడి కాల్వ ఆగిపోయిన ప్రాంతాన్ని వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఆయన బృందంతో కలిసి పరిశీలించి రైతులను సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులు తమకు త్వరగా సమస్య పరిష్కారమైతే మేలు జరుగుతుందని పేర్కొన్నట్లు తెలిపారు. కాల్వ పనులు వేగవంతం చేయాలని లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

# దేశద్రోహం కేసును ఎత్తివేయాలి

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్




ఖమ్మం అర్బన్ ఏప్రిల్ 10 ( వాయిస్ టుడే) : సిపిఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి అయిన పోటు రంగారావు మీద కేంద్ర ప్రభుత్వం, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎన్ఐఏ పెట్టిన దేశద్రోహం, ఉప, తదితర కుట్ర కేసులను వెంటనే ఎత్తివేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మం ఇల్లందు రోడ్డు అమరయ్య హోటల్ నుండి కానాపురం స్టేజి వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమిత్ షా, మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద, దేశ సంపదను అదాని, అంబానీ లకు దోచిపెడుతూ,ప్రజల మీద మోపుతున్న దేశద్రోహం, కుట్ర కేసులను,ప్రశ్నించి,వ్యతిరేకిస్తున్నందుకు, నిరసన తెలియపరచినందుకు సహించలేక బంధించుటకు ప్రభుత్వం అనేక రకాలుగా వేధింపులకు గురి చేస్తుందని ఆమె విమర్శించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చట్టబద్ధంగా బహిరంగ కార్యకలాపాలను నిర్వహిస్తూ, ప్రజా సమస్యల మీద పోరాడుతున్నదని, పాలకవర్గాలు పెట్టుబడిదారీ వర్గాలు ప్రజలను దోపిడీ చేస్తున్న తీరుతెన్నులను ప్రజలకు వివరించి,చైతన్య పరుస్తున్నందుకు తప్పుడు కేసులను బనాయించి జైల్ లో బంధించటానికి పూనుకున్నదని వారు విమర్శించారు. ప్రొఫెసర్ సాయిబాబా, జేఎన్యు యూనివర్సిటీ నాయకుడు ఉమర్ ఖలీదు, హర గోపాల్, విమలక్క, గాదె ఇన్నయ్య తదితరుల మీద కూడా తీవ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం,దేశద్రోహం కేసులను మోపిందనీ బెదిరి పాలకవర్గాలు వాటినే ఎత్తివేసిందని వారు తెలిపారు. అత్రాస్లో ఒక బాలిక మీద అత్యాచారం జరిపితే న్యూస్ ని కవర్ చేయడానికి వెళ్లిన కప్పన్ మీద కూడా ఉప కేసు మోపి జైల్లో బంధించిందని ఈ చర్య అప్రజాస్వామికమైనదని ఆమె విమర్శించారు. పోటు రంగారావు 50 సంవత్సరాల నుండి విప్లవోద్యమంలో, పి డి ఎస్ యు, పి వై ఎల్ వంటి విద్యార్థి యువజన సంఘాలలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా విప్లవ పార్టీఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పోరాటాలలో పాల్గొన్నారని తెలియపరిచారు. అందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యల మీద పోరాడుతున్నందుకు కట్టడి చేయటానికి తప్పుడు ఆరోపణలు చేసి కుట్ర కేసులు బనాయిస్తుందని, ఇది ఇది దోపిడీ పాలకవర్గాలకు నచ్చుటం లేదని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం బనాయించిన దేశద్రోహం ఉపా లాంటి కుట్టపూరితమైన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ నాయకులు కే శ్రీనివాస్. నగర కార్యదర్శి పి శోభ టూ టౌన్ కార్యదర్శి కామ్రేడ్ లెనిన్ నాయకులు బుల్లి కొమురయ్య వెంకన్న రమేష్ చితిరాల రమేష్ నాగభూషణం వెంకటరెడ్డి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.




## కల్లూరు గ్రామంలో హిందూ సమ్మేళనం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఏప్రిల్ 10: నిర్మల్ జిల్లా లోకేశ్వరశీ మండల కేంద్రంలో లోకేశ్వరం ఉప మండలం కల్లూరు ఖండంలోని హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనేశ్వరి పీఠం గన్నవరంకి చెందిన పూజ్య శ్రీ శ్రీ శ్రీ కమలానంద భారతి స్వామీజీ ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు ఆధ్యాత్మిక ఉపన్యాసం అందించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ సందేశంలో హిందూ ధర్మ పరిరక్షణ, సంస్కృతి విలువలు, మరియు సమాజంలో ఐక్యత అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ కల్లూరు గ్రామస్తులు హిందూ బంధువులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ ప్రారంభం

మక్తల్ ఏప్రిల్ 10 వాయిస్ టుడే ప్రతినిధి: ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో క్రీడా పోటీలను మాజీ ఎంపిపి బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య ప్రారంభించారు. ముందుగా భరతమాత చిత్రపటం వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి క్రీడా జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని అన్ని పార్లమెంటు నియోజక వర్గాల్లో ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నమని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి ప్రతిభను వెలికితీయాలనే ఉద్దేశంతోనే ఈ యొక్క క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ క్రీడా పోటీల్లో పెద్ద ఎత్తున విద్యార్థులు, యువకులు, క్రీడాభిమానులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొనాలని అన్నారు. ఈ క్రీడా పోటీలను మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో, చివరగా పార్లమెంటు స్థాయిలో నిర్వహిస్తామని కొండయ్య తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.రాజశేఖర్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు దేవరింటి నరసింహారెడ్డి, కురువ హన్మంతు, కావలి వెంకటేష్, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పికె.నరసింహ, కౌన్సిలర్ టప్ప కృష్ణ ,మండల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి , నాయకులు జయానందన్ రెడ్డి, నల్లెనరసప్ప, నారాయణ,పట్టణ ప్రధాన కార్యదర్శులు నరేందర్, టప్ప అశోక్,అశోక్ గౌడ్, మాజీ కౌన్సిలర్ నరసింహ, బీజేవైఎం జిల్లా నాయకులు మహేష్ సాగర్,పట్టణ నాయకులు విద్యాసాగర్, రాజశేఖర్ ,ఆంజనేయులు, మహదేవ్, రాకేష్, శ్రీధర్, బ్యాటరీ రాజు, చందాపూర్ రాము , కొండయ్య, నాగరాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జంక్షన్‌లో వినాయక విగ్రహ ప్రతిష్ట, వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దంపతులు



కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే) గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్‌లో శుక్రవారం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆయన సతీమణి జ్ఞానేశ్వరి తో కలిసి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ జంక్షన్‌లో శ్రీ వరసిద్ధి వినాయక గణపతి దేవాలయ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వరసిద్ధి గణపతి స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు పొందారు. అనంతరం హనుమాన్ జంక్షన్ -- నూజివీడు రోడ్డులోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లిన ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో నిన్నటి నుండి ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల రెండో రోజైన నేడు ఉదయం 6 గంటల నుంచే సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం చతుస్థానార్చనలు, అగ్నిప్రతిష్ఠ, మూలమంత్ర హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవారికి శ్రీ సూక్త హోమం నిర్వహించగా, మహిళల ఆధ్వర్యంలో సామూహిక సహస్ర కుంకుమార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. సాయంత్రం దైవిక రాయబారోత్సవం, మంగళాశాసనం వంటి విశేష పూజలు నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో అట్లూరి శ్రీనివాసరావు, చలమలశెట్టి రమేష్, మూల్పూరి సాయి కళ్యాణి, ఆళ్ల గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, వేగిరెడ్డి పాపారావు, వడ్డిల్లి లక్ష్మీ, చింతల వెంకట అప్పారావు, మొవ్వ వేణుగోపాల్, చలసాని శ్రీనివాసరావు, యలమంచిలి మూర్తి, నందిగం స్వామి, ఎస్. కే సాంబశివరావు, తవ్వా పూర్ణచంద్రరావు, దుట్టా శివన్నారాయణ, అరుమళ్ళ కృష్ణారెడ్డి, తాడిశెట్టి శ్రీను, కడవకొల్లు రాజేష్, అవిర్నేని భవాని శంకర్, కొల్లూరు చంద్రకాంత్, వలివేటి కిషోర్, లింగం శ్రీధర్, ఆర్నేపల్లి సూరిబాబు, గరికపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం కోర్టు జడ్జి శైలజకు ఘన సత్కారం



కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం స్పెషల్ కోర్టుజడ్జి శ్రీమతి ఐ.శైలజ, అనంతపురం జిల్లా పర్మినెంట్ లోక్ అదాలత్ జడ్జి గా బదలి అయిన సందర్భంగా గన్నవరం బార్ అసోషియేషన్ ఆమెను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు,ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాంబశివరావు,కార్యదర్శి వాసుదేవరావు, సహ,కార్యదర్శి స్వామి,సీనియర్ న్యాయవాదులు అనుమోలు వెంకటేశ్వరావు, బదరీనాథ్, సుబ్బారావు,భాస్కరరావు,ఈడె వాసవి, విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ దరఖాస్తుల్లో సవరణకు అవకాశం ఇవ్వాలి: కలెక్టర్‌కు వినతి



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 10 : తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న జర్నలిస్టుల అక్రిడిటేషన్ ప్రక్రియలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నిర్మల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంకగారి భూమయ్య బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునే సమయంలో జర్నలిస్టులు తమ పేర్లు, ఇతర వివరాలను నమోదు చేయడంలో లేదా పత్రాలను అప్‌లోడ్ చేయడంలో కొన్ని చిన్నపాటి పొరపాట్లు దొర్లుతున్నాయని, అయితే ఒకసారి దరఖాస్తును 'సబ్మిట్' చేసిన తర్వాత వాటిని సరిదిద్దుకోవడానికి పోర్టల్‌లో ఎటువంటి 'ఎడిట్' ఆప్షన్ లేకపోవడం జర్నలిస్టులకు ఇబ్బందిగా మారిందని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కేవలం చిన్నపాటి క్లరికల్ తప్పుల వల్ల అర్హులైన జర్నలిస్టుల దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని, దీనివల్ల వందలాది మంది జర్నలిస్టులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వారు వివరించారు. ఈ విషయాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ గారి దృష్టికి తీసుకెళ్లి, పోర్టల్‌లో దరఖాస్తులను ఎడిట్ లేదా రివ్యూ చేసుకునే సదుపాయాన్ని కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తద్వారా అర్హులైన జర్నలిస్టులందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా అక్రిడిటేషన్ ప్రక్రియ పూర్తవుతుందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ యూనిట్ సభ్యులు మరియు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



## కట్టకూరు గ్రామంలో ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్

ముదిగొండ మండలం ఏప్రిల్ 10 వాయిస్ టుడే : ముదిగొండ మండలంలోని కట్టకూరు గ్రామంలో శుక్రవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ గౌరవ ప్రాజెక్ట్ డైరెక్టర్ (గ్రాణ) కే.శ్రీ రామ్ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మరియు నర్సరీని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.పనుల నాణ్యతను తనిఖీ చేసిన పిడి, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పనులు జరగాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా ఎండ తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనంతరం గ్రామ నర్సరీని సందర్శించి, మొక్కల పెంపకం మరియు నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలం నాటికి మొక్కలను నాటడానికి సిద్ధం చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి మార్గదర్శకాలను జారీ చేశారు.ఈ పర్యటనలో కట్టకూరు గ్రామ సర్పంచ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (వీణూ) బండి భాస్కర్ రావు, ఏపీఓ ఏ.రమ (ఊూూ), టెక్నికల్ అసిస్టెంట్ (నూ) చారీ, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉమ (ఖీూ) తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి టీచర్లకు 5 జి స్మార్ట్ ఫోన్ల పంపిణీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 10: భైంసా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ చేతుల మీదుగా అంగన్‌వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పోషణ అభియాన్ కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.అంగన్‌వాడీ సిబ్బందికి అందించిన మొబైల్ ఫోన్ల ద్వారా పోషణ మరియు ఆరోగ్యానికి సంబంధించిన సమాచారాన్ని సమయానికి నమోదు చేసి ప్రభుత్వానికి చేరవేయడం సులభమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతి



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 10: నిర్మల్ నియోజకవర్గం లో మొక్కజొన్న జొన్న పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు నిర్మల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కూచాడి శ్రీహరి రావు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గం లో రైతులు విస్తారంగా మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారని కొనుగోలు కేంద్రాలు లేక ఇబ్బంది పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి నిర్మల్ సారంగాపూర్ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కుల సంఘాల నాయకుల అరెస్ట్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 10 : నిర్మల్ జిల్లా ముదిరాజ్ కులస్తులకు సామాజిక న్యాయం భీమా చేస్తూ ముదిరాజ్ చైతన్య వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన చలో ముదిరాజ్ చలో గాంధీభవన్ ముట్టడి సందర్భంగా నిర్మల్ జిల్లాలోని ముదిరాజ్ కుల సంఘం నాయకులను పోలీసులు శుక్రవారం ఉదయం అరెస్టు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్న ముదిరాజ్ సామాజిక వర్గానికి చేయడంలో విఫలమైందని నాయకులు ఆరోపించారు. హైదరాబాదులోని కోకాపేట్ భూమిపై ఉన్న నష్టను రద్దుచేసి ముదిరాజ్ జాతికి అంకితం చేయాలని. పండుగ సాయన్న జయంతి వర్ధంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

## విట్టాపూర్ గ్రామంలో గ్రామదేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే రామారావు పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 10: కుంటాల మండలంలోని విట్టాపూర్ గ్రామంలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముధోల్ ఎమ్మెల్యే శ్రీ పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రత్యేక పూజలు చేసి గ్రామ దేవతల ఆశీర్వాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు మహిళలు పాల్గొన్నారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
శనివారం 11 ఏప్రిల్ 2026

# నిర్మల్ జిల్లాలో ఇసుక మాఫియాకు చెక్

**జిల్లాలో ఇసుక దందా పై విస్తృత తనిఖీలు చేపడుతున్న నిర్మల్ పోలీసులు**

**ఇసుక అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము**

**ఇసుక అక్రమ రవాణా చేసే వారి భరతం పడతాం**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ హెచ్చరిక**



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 10: నిర్మల్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది.ఇసుక అక్రమ రవాణా చేసే వారి భరతం పడతామని జిల్లా పోలీస్ శాఖ హెచ్చరిస్తోంది.గత వారం రోజులుగా నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా మరియు అక్రమ నిల్వలను పూర్తిగా అరికట్టేందుకు అత్యంత కఠిన చర్యలు చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా ఈ సమస్యను తీవ్రంగా పరిగణిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు, దాడులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత వారం రోజులుగా జిల్లాలోని సారంగపూర్, లోకేశ్వరం, బాసర, భైంసా,భైంసా రూరల్, లక్ష్మణచందా మండలాల పరిధిలో ప్రత్యేక బృందాలతో విస్తృతంగా రైడ్లు నిర్వహించి, అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్లు, టిప్పర్లు, ఇతర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకుంటూ, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది.అక్రమంగా ఇసుకను నిల్వ చేసి వ్యాపారం చేస్తున్న వారిని కూడా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.

ఇందులో భాగంగా భైంసా పట్టణ ప్రాంతంలో అక్రమ ఇసుక కుప్పల మీద భైంసా ఇన్స్పెక్టర్ భైంసా తహసీల్దారు గారికి లేఖ రాసి, అక్రమంగా తరలిస్తున్న వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా సారంగాపూర్ మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 30 ట్రాక్టర్ల ఇసుక డంప్ తో పాటు ఇసుక జేజీదీ సీజ్ చేసి, కేసు పెట్టడం జరిగింది.వీటితో పాటు భైంసా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా పరంగా 2 కేసులు,లోకేశ్వరం పరిధిలో 13 ట్రాక్టర్ల అక్రమ ఇసుకను సీజ్ చేయడం జరిగింది.బాసర మండల పరిధి లో 2 కేసులు నమోదు చేసి,50 టన్నుల ఇసుక,అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2 టిప్పర్ వాహనాలను,2 మొబైల్ ఫోన్లను సీజ్ చేయడం జరిగింది.

ఇసుక స్మగ్లింగ్‌ను అలవాటుగా చేసుకున్న హాబిచువల్ నేరస్థులపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ,జిల్లాలో ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలించినా, నిల్వ ఉంచినా, సంబంధిత నిబంధనలను ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అవసరమైతే పీడీ యాక్ట్ (గూండా చట్టం) కింద కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు అమలు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.ఇప్పటికే పలువురు అనుమానితులపై డేటా సేకరణ, వారి గత చరిత్ర విశ్లేషణ జరుగుతుండగా, అవసరమైన సందర్భాల్లో కఠిన నిర్బంధ చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ మాట్లాడుతూ.. ఇసుక అక్రమ రవాణాను నిర్మల్ జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. ఇది ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించడమే కాకుండా, పర్యావరణానికి తీవ్రమైన హానిని కలిగిస్తుంది. నదుల సహజ ప్రవాహం దెబ్బతినడం, భూగర్భ జలాల స్థాయి పడిపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అందుకే ఈ అంశాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకొని ప్రత్యేక డ్రైవ్ కొనసాగిస్తున్నాము," అని స్పష్టం చేశారు.అక్రమ రవాణాలో పాల్గొనే వ్యక్తులు కఠిన చట్టపరమైన చర్యలను తప్పించుకోలేరని, అవసరమైతే వారి పై పీడీ యాక్ట్ కింద నిర్బంధ చర్యలు కూడా తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ హెచ్చరించారు.

## పిట్లం పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైకి సన్మానం



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా పిట్లం మండల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆంజనేయులు ను మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, లైవ్ లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ కాట్రోత్ రవీందర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అలాగే రాంపూర్ మాజీ ఎంపిటిసి, లైవ్ లంబాడీల పిట్లం మండల అధ్యక్షులు నానవత్ శ్రావణ్ కూడా ఎస్సైని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిట్లం మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ చేపట్టే కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు పుట్టిన రోజు సందర్భంగా నిరుపేదలకు అన్నదానం



నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే)ఏప్రిల్ 10: మా అమ్మ నాన్న పౌండేషన్ వ్యవస్థాపకులు యం ఆంజనేయులు జన్మదినాన్ని పురస్కరించుకొని లోకేశ్వరం మండలంలోని ఒక ఫంక్షన్లో మిగిలిపోయిన ఆహార పదార్థాలను సేకరించి లోకేశ్వర్ మండలంలోని లక్ష్మీ నగర్ తండాలో దాదాపు 130 మంది నిరుపేదలకు అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు పాల్గొన్నారు.



## పిట్లం ఎస్సై ఆంజనేయులు కు ఘన సన్మానం

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా పిట్లం మండల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఆంజనేయులు ను పిట్లం గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల భద్రత కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి శాంతియుత వాతావరణాన్ని కొనసాగించాలని కోరారు. సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ కీలక పాత్ర ఉందని, ఎస్సై సేవలు గ్రామాభివృద్ధికి ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అవేజ్ బేగ్, సీనియర్ నాయకులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.




## బాన్సువాడ డివిజన్‌లో ఆర్టిషన్ విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): బాన్సువాడ డివిజన్ ఎన్పీడీసీఎల్ విద్యుత్ కార్యాలయం ఎదుట ఆర్టిషన్ విద్యుత్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ విద్యుత్ ఆర్టిషన్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి సేవా భద్రత కల్పించడంతో పాటు రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.




## పిట్లం భవిత సెంటర్‌లో ఫిజియోథెరపీ శిబిరం నిర్వహణ

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో శుక్రవారం ఫిజియోథెరపీ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ వి. సారిక హాజరై పిల్లలకు అవసరమైన చికిత్సలు, వ్యాయామాలపై సూచనలు అందించారు. ఈ శిబిరంలో ఎంఈఓ దేవిసింగ్, ఎస్‌ఏ సంతోష్ రెడ్డి, ప్రమోద్ కుమార్, ఐఈఆర్పీ ఎం. కమల్ కిషోర్ పాల్గొన్నారు. భవిత సెంటర్‌లోని ప్రత్యేక అవసరాల పిల్లలు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. క్యాంప్ సందర్భంగా పిల్లల ఆరోగ్య సంరక్షణ, ఫిజియోథెరపీ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.



## బిక్కనూర్‌లో పోలీసుల అవగాహన కార్యక్రమం

ఉమ్మడి నిజం వర్జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండల కేంద్రంలోని ఎస్.వి. ఫంక్షన్ హాల్లో శుక్రవారం (10-04-2026) పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీసు అధికారి ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు బిక్కనూర్ పోలీస్ అధికారి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వేసవి కాలంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మైనర్లు వాహనాలు నడపకూడదని, హెల్మెట్ ధరించాల్సిన అవసరం, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మూడు మంది ప్రయాణం చేయకూడదని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, మోసాలకు గురైన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు ఫోన్ చేయాలని సూచించారు. మహిళల రక్షణకు ప్రత్యేక బృందం అందుబాటులో ఉందని, వారి సంప్రదింపు నంబర్ 8712686094 అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు కళాబృందం పాటలు, మాటల ద్వారా అవగాహన కల్పించింది. వివిధ పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మంచరామి అంగన్వాడీలో సేవామూర్తి కార్యక్రమం ఘనంగా నిర్వహణ

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్-10 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామ అంగన్వాడీ లో సేవా మూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడి లో విద్యనుభ్యశిస్తున్న చిన్నారులకు వారి తల్లిదండ్రులకు పోషకాహారం అందించారు. గర్భిణీ స్త్రీలకు వివిధ పోషకాలు అందించే గుడ్లతో పాటు ఆహారాన్ని అందించారు. చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. చిన్నారుల కు విద్యాబుధులు అంగన్వాడి పాఠశాల నుండి ప్రారంభించాలని సర్పంచ్ తల్లిదండ్రులకు టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ల తో పాటు ఆశ వర్కర్ చిన్నారులు గర్భిణీ స్త్రీలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతలో కూలీలకు ORS పంపిణీ ఆరోగ్యంపై జాగ్రత్తలు సూచించిన అభిలాష్ రెడ్డి



ఝరాసంగం : సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని మెదపల్లీ గ్రామంలో సర్పంచ్ కొల్లూర్ అరుణ ఆదేశాల మేరకు యువ నాయకులు అభిలాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీలకు ూాూా (ఓఆర్ఎస్) మరియు గ్లూకోజ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కాంచన రాథోడ్, ఫీల్డ్ అసిస్టెంట్ శోభారాణి, ఆశా వర్కర్ లక్ష్మి, యువకులు బాగప్ప, ఫైయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిలాష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో శరీరం త్వరగా డీహైడ్రేట్ అవుతుందని తెలిపారు. అందువల్ల కూలీలు తరచుగా నీరు తాగాలని, ఎక్కువ సేపు ఎండలో పని చేయకుండా వీలైనంత త్వరగా పని ముగించుకొని చెట్టు నీడలో విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నానుడిని గుర్తు చేస్తూ జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.




## ఐక్య పోరాటాలే సమస్యల పరిష్కారానికి మార్గం

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, పల్లె వెంకట్ రెడ్డి**

హుజూర్ నగర్, ఏప్రిల్,10 (వాయిస్ టుడే ప్రతినిధి): కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలే మార్గమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు.హుజూర్ నగర్ పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గత మూడు రోజులుగా కొనసాగుతున్న విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు శుక్రవారం మద్దతు తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సంఘాల వారు తమ హక్కులకై ఐక్యంగా చేస్తున్న ఈపోరాటం తప్పకుండా పలుస్తుందన్నారు.గతంలో సబ్ స్టేషన్ ఆపరేటర్స్ గా పనిచేస్తున్న వారిని గ్రేడ్ 1, గ్రేడ్ 2,గ్రేడ్ 3, గ్రేడ్ 4 లు గా విభజించి తేడాలతో వేతనాలు చెల్లిస్తూ ప్రభుత్వం వీరితో వెట్టి చాకిరీ చేయించుకుంటుందన్నారు. అందరూ ఒకే రకంగా పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగికి ఇస్తున్న వేతనం,సౌకర్యాలు ఆర్టిజన్ వర్కర్లకు అందడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తున్న ఆర్టిజన్ వర్కర్స్ కు రెగ్యులర్ సర్వీస్ రూల్స్ అమలు చేసి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ కార్మికుల హక్కుల పరిష్కారం అయ్యేంతవరకు తెలంగాణ రైతు సంఘం అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను,రైస్ మిల్ అధ్యక్షులు ఇంటి తిరపయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా చైర్మన్ కొండ నకులుడు,డివిజన్ చైర్మన్ ఎం నరసింహారావు,కన్వీనర్ మల్లయ్య రామచంద్రయ్య,విజయ్, పంగా వీరభద్రం,ప్రభాకర్, డివిజన్ పరిధిలోని ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

## గాలి అనిల్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి నర్సాపూర్ కాంసెన్సీ కాంగ్రెస్ నాయకులు



నర్సాపూర్ : మెదక్ నర్సాపూర్ నియోజకవర్గాల బూతు లైవ్ లో కోఆర్డినేటర్ గా నియమితులైన గాలి అనిల్ కుమార్ గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలియజేసిన మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చినుముల సువాసిన్ రెడ్డి మెదక్ జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్ ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతను అప్పగించినందుకు పార్టీని ముందుకు తీసుకెళ్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ సీనియర్ నాయకులు రాధాకృష్ణ శ్రీశైల వ్యాధులు తాళ్లపల్లి తాండ సర్పంచ్ గేమ్సి సింగ్ వెంకటేష్ దుర్గే శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**





# సంపూర్ణ ఆరోగ్యం యోగతోనే సాధ్యం

### యోగాదినోత్సవం జరుపుకోవడం మన సంస్కృతి గొప్పతనానికి నిదర్శనం..

### హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

### హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ జయంతి

హన్మకొండ, వాయిస్ టుడే: సంపూర్ణ ఆరోగ్యం యోగతోనే సాధ్యమని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా హనుమకొండ జిల్లాలో వైద్య ఆరోగ్య,ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత యోగ శిబిరం,యోగ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి హాజరై ప్రారంభించి స్వయంగా యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగా మన భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని,మన దేశంలో పుట్టిన యోగా విధానం నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి,అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రాముఖ్యత పొందిందన్నారు. యోగా దినోత్సవాన్ని ప్రపంచ దేశాలు జరుపుకోవడం మన సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. లండన్ వంటి విదేశీ నగరాల్లో కూడా చిన్నారులకు వారానికి ఒక రోజు యోగా తరగతులు నిర్వహించడం జరుగుతుండటం,యోగా ప్రాముఖ్యతను స్పష్టంగా తెలియజేస్తోందన్నారు. యోగాసాధన ద్వారా శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవనశైలి సంబంధిత వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు.

ప్రత్యేకంగా మహిళలు,ముఖ్యంగా ముప్పై సంవత్సరాలు దాటిన వారు తప్పనిసరిగా యోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. యోగం చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని,మందులపై ఆధారపడే అవసరం తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు.

హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హానీమన్ జయంతి మరియు ఆయుష్ దినోత్సవం సందర్భంగా వడ్డేపల్లి పార్క్‌లో ఆ మహనీయుని చిత్ర పటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉచిత హోమియో,ఆయుర్వేద వైద్య సేవలతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరాన్ని కార్పొరేటర్ దాస్యం అభినయ భాస్కర్ ప్రారంభించగా డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య ఆయుష్ వైద్య సేవల విశిష్టతను వివరించారు. అనంతరం వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా హోమియో మరియు ఆయుర్వేద మందులను అందజేశారు. ఈ శిబిరంలో మొత్తం 453 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అభినవ్ భాస్కర్,ఆయుష్ జిల్లా ఇన్‌చార్జ్ డాక్టర్ ఎస్.మహేంద్ర కుమార్,జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భాను కుమార్,డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య,డిపిఆర్ఓ ఆయుబ్ అలీ,వైద్యులు డాక్టర్ జగదీశ్వర్ ప్రసాద్,డాక్టర్ రజిత,డాక్టర్ శోభ,డాక్టర్ కిరణ్ కుమార్,ఫార్మసిస్ట్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ఆడ పిల్లలను జన్మనిస్తుందనే సాకుతో భార్య ఇద్దరు పిల్లలను హత్య

వరంగల్: రాష్ట్ర వ్యాప్తంగా సంచలంగా మారిన భార్య ఇద్దరు బాలికల హత్యకు సంబంధించి కేసులో హత్య గురైన మృతురాలి భర్తతో పాటు ఈ హత్యలకు పరోక్షంగా కారణంగా నిలిచిన మరో తొమ్మిది మందిని పోలీసులు అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ప్రధాన నిందితుడు వరంగల్ జిల్లా, పున్నేలు గ్రామానికి చెందిన యం.డి అజారుద్దీన్ (29)తో పాటు, నిందితుడి కుటుంబ సభ్యులు పున్నేలు గ్రామానికి చెందిన యం.డి చాంద్పాషా (49), యం.డి సలీహా (45), యం.షరోద్దీన్ (25)లతో పాటు బసిక స్రవంతి (32), కడిపికొండ, బాల్నె పార్థు (47) నెక్కొండ, బొమ్మెర మనోహర్(39), గీసుగొండ, లింగాల నరేష్(37), కొండపర్తి, సాట్లరాజు (32), పున్నేలు, వాకుదోట్ భద్రు (60), ఎనుగల్లు చెందిన వారిని పోలీసులు అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు డా. బాల్నె పూర్ణిమ, డా. ఎస్.రవళీ పరారీలో వున్నారు. ఐనవోలు మండలం పున్నేలు గ్రామానికి చెందిన ప్రధాన నిందితుడు అజారుద్దీన్ ఇదే గ్రామానికి చెందిన మృతురాలు ఫరహాత్ను 2016 సంవత్సరంలో ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు హుమేరా (09), ఆయేషా (06) వున్నారు. తరువాత మృతురాలు గర్భం దాల్చడంతో తిరిగి అడ పిల్లకు జన్మనిస్తుందనే రెండు దఫాలు నిందితుడు మృతురాలికి అబార్షన్ చేయించడం జరిగింది.

ఇదే సమయంలో నిందితుడి దూరపు బంధువైన మైనర్ బాలికపై ప్రేమ పెంచుకున్న నిందితుడు పెళ్ళి చేసుకుంటానని మైనర్ బాలికకు నిందితుడు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసాడు.నీకు ఇంతకు ముందే పెళ్ళి అయి ఇద్దరు పిల్లలు వున్నారు. నేను నిన్న పెళ్ళి చేసుకోనని మైనర్ బాలిక నిరాకరించడంతో, తనకు భార్య పిల్లలు వుండటం కారణంగానే మైనర్ బాలిక పెళ్ళి అంగీకరించడం లేదని భార్య పిల్లలపై కక్ష్య పెంచుకున్నాడు తను ప్రస్తుతం ప్రేమిస్తున్న బాలికను పెళ్ళి చేసుకోవాలంటే భార్య, పిల్లలు బ్రతికుండగా సాధ్యం కాదని, వారిని చంపడం ద్వారా ఇది సాధ్యమని నిర్ణయించుకున్నాడు నిందితుడు. ఇందుకోసం నిందితుడు తాను అనుకున్న ప్రణాళిక ప్రకారం ఈ నెల 1వ తారీఖు రాత్రి సుమారు 7.50 గంటలకు ఐసు క్రీం తినిపిస్తానని భార్య పిల్లలను తాను నిర్వహిస్తున్న స్విమ్మింగ్ పూల్ వద్దకు



కారులో తీసుకరావడం జరిగింది. ప్రణాళిక ప్రకారం నిందితుడు ముందుగానే స్విమ్మింగ్ పూల్ వద్ద సిసి కెమెరాలు, కరెంటు నిలిపి వేయడంతో స్విమ్మింగ్ చేరుకున్న మృతులను నిందితుడు బలవంతంగా స్విమ్మింగ్‌లోకి నెట్టివేసి స్విమ్మింగ్ పూల్లో పడిపోయిన భార్య పిల్లలను బలవంతంగా వారు చనిపోయేవరకు వారిని నీటిలో ముంచి దారుణంగా హత్య చేసాడు. ఈ ముగ్గురిని హత్య చేసిన అనంతరం నిందితుడు వీరు మరణించినట్లుగా నిర్ధారించుకొని తన భార్య పిల్లలు స్విమ్మింగ్ పూల్లో పడి మృతి చేందారని ప్రచారం చేశాడు. మృతిరాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు తమకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకొని నిందితుడు అజారుద్దీన్ తన భార్య పిల్లలలను దారుణంగా హత్య చేసినట్లుగా నిర్ధారణకు వచ్చారు. పట్టుబడిన నిందితుల్లో స్రవంతి పై మూడు కేసులు, డా. పార్థు మీద నాలుగు కేసులు, ప్రస్తుతం పరారీ లో వున్న డా. పూర్ణిమ పై నాలుగు కేసులు ఉన్నట్లుగా పోలీసులు వెల్లడించారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో గన్నవరాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతాం

### ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): ప్రజల సమస్యలను వారి ముంగిటకే వెళ్లి పరిష్కరించాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్నామని, త్వరలోనే గన్నవరం నియోజకవర్గాన్ని ఫిర్యాదుల పరిష్కారంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. శుక్రవారం విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించి, సమస్యలను శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గన్నవరం నియోజకవర్గం గ్రీవెన్స్ పరిష్కారంలో రాష్ట్రంలో మూడో స్థానంలో ఉందని, రాబోయే నాలుగు నుండి ఐదు నెలల్లో దీనిని మొదటి స్థానానికి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. విజయవాడ రూరల్ మండలంలోని తొమ్మిది గ్రామాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేస్తేనే మంచినీటి సరఫరా, చెత్త నిర్వహణ వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ అంశాన్ని ఇప్పటికే అసెంబ్లీలో ప్రస్తావించానని, సెన్సస్ ప్రక్రియ పూర్తయిన తర్వాత దీనిపై నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని వెల్లడించారు. అంబాపురం గ్రామంలో జనసాంద్రత వేగంగా



పెరుగుతోందని, రాబోయే కాలంలో ఇది వేగంగా అభివృద్ధి చెందే ప్రాంతంగా మారుతుందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామంలో రోడ్ల అభివృద్ధికి రూ. 2 నుండి 3 కోట్ల నిధులు అవసరమని, ఇప్పటికే రూ. 78 లక్షలతో వాటర్ ట్యాంక్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా మంచినీటి ట్యాంకుల నిర్మాణం, పైప్‌లైన్ల ఏర్పాటుకు సుమారు రూ. 6.38 కోట్లతో టెండర్లు పిలవబోతున్నామని తెలిపారు. ఇందులో నైనవరం, ప్రసాదంపాడు, నిడమానూరు వంటి గ్రామాలు ఉన్నాయని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యాన్ని సహించబోనని హెచ్చరించారు. ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, వేగంగా ప్రజలకు అందేలా ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలని, గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని యార్లగడ్డ వెంకట్రావు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి షేక్ షాహిద్ బాబు, గన్నవరం ఏయంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, అంబాపురం గ్రామ టిడిపి అధ్యక్షులు మండల రాజేష్ బాబు, మాజీ సర్పంచ్ గండికోట సీతయ్య, క్లస్టర్ ఇంచార్జి గుజ్జర్లపూడి బాబురావు, చల్లగాలి సునీల్, సొంగా పుష్పనాదం, పగడాల సాంబశివరావు, సత్యనారాయణ, యడ్లపల్లి వసంత కుమార్, గంపా శ్రీనివాస్, గుంటక సుబ్బారెడ్డి, పామర్తి శ్రీనివాసరావు, యార్కరెడ్డి కోటిరెడ్డి, భూక్య శ్రీనివాసరావు, లెల్ల వేణు, కందుల లీలాకృష్ణ, గుంటక సాంబిరెడ్డి, కొండేటి వెంకటరత్నం, బెజవాడ నాగేశ్వరరావు, బెజవాడ రామకృష్ణ, చప్పిడి రమేష్, తగరం కిరణ్, కొసరాజు సాయిరాం, పట్టపు చంటి, నబిగాని కొండయ్య, కొల్లా ఆనంద్, పరుచూరి నరేష్, సర్నాల బాలాజీ, బొమ్మసాని దుర్గారావు, చల్లగుల్ల సందీప్, చల్లగాలి శ్యాం బెనెగల్, మల్లారెడ్డి కిషోర్, దేవరపల్లి కోటేశ్వరరావు, సూరిబోయిన రాంబాబు, చిలకపాటి శ్రీనివాసరావు మరియు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బూరుగడ్డ ఆలయంలో గోపూజ కార్యక్రమం

హుజూర్ నగర్, ఏప్రిల్,10 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం లో ప్రతి శుక్రవారం గోపూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ రోజు శుక్రవారం సందర్భంగా గోపూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సహకరించినవారు ములుగు లింగం బాబు ధర్మపత్ని సత్యవతి దంపతులు మరియు ములుగు భాస్కర్ ధర్మపత్ని వీణ దంపతులు

ఈ కార్యక్రమంలో: ఆలయ కార్యా నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, ధర్మకర్తలు:-యరగానీ సతీష్. ప్రార్థన బోయిన గంగయ్య. గూడేపు నాగలింగం. పిట్టల గురవయ్య. అద్దంకి సంధ్య. కస్తల శంకర్. ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు. శ్రీనివాసచార్యులు. వెంకటేశ్వరరావు. నరేందర్. శ్రీనివాసరావు. వెంకన్న. నాగేశ్వరరావు. లక్ష్మి. పుష్ప. అరుణమ్మ. పద్మ. ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి. వై రమేష్. వై ఉపేందర్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,

## అంగన్వాడీలో వైద్య శిబిరం

నాగార్జునసాగర్, ఏప్రిల్, 10 :నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో పైలాన్ కాలనీలోని నిర్మల అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన వైద్య శిబిరంలో బస్తీ దవాఖాన డాక్టర్ హరీష్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం పరిధిలోని ప్రజలకు బీపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హరీష్ మాట్లాడుతూ 14 సంవత్సరంలో నిండి 15 సంవత్సరాలు పూర్తికాని బాలికలు అందరికీ హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కమలమ్మ, హెల్త్ అసిస్టెంట్లు గంగా బాయి, లింగయ్య,తిరుమల చారి,అంగన్వాడీ టీచర్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

హుజూర్ నగర్, ఏప్రిల్, 10 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలోని మాధవ రాయని గూడెం బస్తీ దవాఖాన ఆవరణలో నిక్షయ్ శిబిర్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మా మాట్లాడుతూ నిక్షయ్ శిబిర్ ప్రచారం అనేది భారత దేశాన్ని క్షయ రహిత దేశంగా మార్చే లక్ష్యం వేగవంతం చేయడానికి నిర్వహించే 100 రోజుల కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సామూహికంగా క్షయ నిర్ధారణ కొరకు స్ఫుటం పరీక్ష, ఎక్స్రే పరీక్ష, సైట్ టీబి ఇంజక్షన్ ద్వారా పరీక్ష నిర్వహించి రోగులను త్వరితంగా గుర్తించడం సకాలంలో వారికి మందులు అందించడం జరుగుతుందన్నారు. నిక్షయ్ శిబిర్ కార్యక్రమం టీబీ ద్వారా సంభవించే మరణాలు తగ్గించడం, క్షయ సంరక్షణ కోసం చేసే ఖర్చును సున్నాకు తగ్గించటం ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది ఇందిరాల రామకృష్ణ, ఆర్ మాధవి, ఉదయగిరి శ్రీనివాస్, గందు ప్రశాంతి, ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత, ఐసీటీసీ కౌన్సిలర్ విజయ్, మాధవరాయన గూడెం కౌన్సిలర్లు నందిగామ శ్రీనివాస్, మోదాల కామేశ్వరి సైదులు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో మహిళ అరెస్ట్..

### సుబేదారి పోలీసులను అభినందించిన ఉన్నతాధికారులు



హనుమకొండ,వాయిస్ టుడే: కొద్దిరోజుల క్రితం హన్మకొండలోని సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక దొంగతనం కేసులో మహిళను అరెస్ట్ చేసి బంగారు నగలను రికవరీ చేసుకున్న ఘటన శుక్రవారం జరిగింది. సుబేదారి సీ.ఐ రంజిత్ కుమార్ తెలిపిన వివరాలప్రకారం తమ సిబ్బందితో కలిసి నక్కలగుట్ట జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక మహిళ అనుమానాస్పదంగా ప్రవర్తిస్తూ చేతిలో బ్యాగుతో కంగారుగా కనిపించింది. వెంటనే ఆమెను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారణ చేయగా తాను బాలసముద్రం కు చెందిన పెరుగు సుమశ్రీ అని,అక్టోబర్ 2024లో తన స్నేహితురాలు మియాపురం శ్రీలత ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో ఆ అవకాశాన్ని వినియోగించుకుని ఇంట్లోకి చొరబడి హాల్లో ఉన్న బీరువా తాళం డంబెల్ సహాయంతో పగులగొట్టి నగదు మరియు బంగారం దొంగతనం చేసినట్లు ఒప్పుకుంది. ఆమె వద్ద ఉన్న సుమారు 6 తులాల బంగారు నగలను స్వాధీనం చేసుకున్న పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ప్రతిభ కనబర్చిన ఇన్‌స్పెక్టర్ ఎం.రంజిత్ కుమార్,ఎస్సై లు కృష్ణవేణి,సోనీ,మహేందర్ రెడ్డి లను సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత మరియు ఏసీపీ పి.నర్సింహారావు అభినందించారు.

## న్యాయమూర్తి శైలజా దేవికి ఘనంగా వీడ్కోలు





కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం స్పెషల్ కోర్టు జడ్జి శ్రీమతి ఐ. శైలజా దేవి అనంతపురం జిల్లా పర్మినెంట్ లోక్ అదాలత్ (యుటిలిటీ పబ్లిక్ సర్వీస్ అథారిటీ) చైర్మన్‌గా బదిలీపై వెళ్తున్న సందర్భంగా గన్నవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సత్కరించారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో జరిగిన ఈ వీడ్కోలు సమావేశంలో న్యాయవాదులు ఆమెకు స్మారక చిహ్నాన్ని అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గన్నవరం సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి డాక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ.. శైలజా దేవి తన పదవీ కాలంలో నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా విధులు నిర్వహించారని కొనియాడారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు లోకం వేణుబాబు, ఉపాధ్యక్షురాలు వై. శారద, ప్రధాన కార్యదర్శి రామకూరి ప్రకాష్ రావు, జాయింట్ సెక్రటరీ పి.వై. క్లైవ్, కోశాధికారి భగీరథ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ ఎస్. వీరబాబు పాల్గొన్నారు. అలాగే ఎగ్జిక్యూటివ్ సభ్యులు జి.ఎస్.ఆర్. మూర్తి, ఎన్. రమేష్, పి. శ్రీనివాసులు, కె. వరప్రసాద్, ఏజీపీ ఎస్.టి.జి. నీరజ, సీనియర్ న్యాయవాది కలపాల వెంకటరమణ, మాజీ బార్ ప్రెసిడెంట్ గారపాటి రవి, ఇతర న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**